వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం15, మార్చి, 2023 16 పేజీలు



## ప్రతి మంగళవారం మహిళలదే



శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ 16లో..

# పైనే పటారం



2 లో..

పైన మెరుగులు లోపట పురుగుల చందంగా జనగామ బ్రిడ్జి..!

బ్రిడ్జిపై కొత్తకొత్త రంగులు.. కుండీల ఏర్పాటు

పక్కన చూస్తే మరమ్మతుకు నోచని సబ్‌వే మెట్లమార్గం..

**జనగామ, మార్చి14 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలో ప్రజల పట్ల ప్రజాప్రతినిధుల పట్టింపు అధికారుల చర్యలు జనగామ రైల్వే బ్రిడ్జికి చెందిన సబ్‌వే మెట్ల దారిని చూస్తే అర్థమవుతుంది వారి పనితనం, పట్టింపు ఎలా ఉందోనని.... జిల్లాకేంద్రం ఏర్పడిన తరువాత సుందరీకరణ పనులలో భాగంగా బ్రిడ్జిపై హైమాస్ట్ లైట్ల బిగింపు కొత్తకొత్త రంగులు వేస్తున్నారు కానీ బ్రిడ్జికి అత్యవసరమైన మెట్లమార్గం మాత్రం వారికి కనపడనట్టుంది.. దానిని మాత్రం మరిచిపోయారు.

## పట్టుబడిన అడవి దొంగలు!



రాంపురం అడవులను నరికిన దుండగులు

రాత్రికి రాత్రే ట్రాక్టర్‌లతో మొట్లను ఏరవేసిన వైనం

సెలవుల్లో ఆ ఇద్దరు ఫారెస్టు అధికారులు

**తాడ్వాయి, ప్రభాతవార్త :** జీవ కోటి మానవులకు దోహదపడే అడవులపై ముగ్గురు స్వార్థపరులు కన్నేశారు. ఇలాగైనా ఈ చెట్లను నరికి పోడు సాగు కోసం ఉపయోగించుకోవాలని వ్యూహరచన చేశారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం బీరెల్లి సమీపంలోని గొల్లకామారానికి దక్షిణం వైపు గల రాంపూరం బీట్‌లో అడవి నరికివేతకు గురైంది. రోడ్డుకు కొద్ది దూరం ఉండడంతో చెట్లు నరికివేయడాన్ని ఎవరూ పసిగట్టలేక పోయారు.

2 లో..

## అటవీశాఖ అధికారులను కత్తులు, గొడ్డళ్లతో తరిమిన గొత్తికోయలు

ములుగు, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దులో ఘటన



2 లో..

**ములుగు, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఉన్న అటవీశాఖ అధికారులపై గుత్తికోయలు కత్తులు, గొడ్డళ్లతో దాడికి పాల్పడ్డ సంఘటన ములుగు, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతం కొత్తగూడ, తాడ్వాయి మండలాల సరిహద్దులో మంగళవారం జరిగింది.

## బయ్యారం పెద్దచెరువులో దొంగలు పడ్డారు



గేట్లు తెరిచిన ఇరిగేషన్ అధికారులు

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:** మీడియం ప్రాజెక్టుగా ఉన్న బయ్యారం పెద్దచెరువులో వానాకాలం పంటలకు నీరు వదలగా ఇంకా 10అడుగుల నీటిమట్టం ఉంది .రైతులు తైబంది కావాలని అడిగినా ఇరిగేషన్ శాఖ నిరాకరించింది. చెరువులో నీరు ఉండాలని సాధ్యం కాదని చెప్పడంతో రైతులు ఎలాంటి పంటలు వెయ్యలేదు.

2 లో..

# పైనే పటారం

(మొదటి పేజీ తరువాయి..)

శిథిలదశలో ఉండి ఎప్పుడు కూలూతుందో తెలియని పరిస్థితిలో రెండువైపులా ఉన్న సబ్వే మెట్ల మార్గం ఉండడంతో ప్రజలు ఆ మార్గం నుంచి వెళ్లాలంటేనే భయాందోళనలు చెందుతున్నారు. కాగా, జనగామ-సిద్దిపేట ప్రధాన రోడ్డుమార్గంలో గల రైల్వేబ్రిడ్జి కిలోమీటరు పొడవు ఉంది. ఈ బ్రిడ్జి అత్యవసర మార్గంకోసం నిర్మించిన రెండు సబ్వే మెట్ల దారి శిథిలావస్థకు చేరి కూలిపోతున్నా కూడా దానినిమాత్రం పట్టించుకోని అధికారులు నిత్యం ఇదే మార్గంలో ప్రయాణం చేస్తారు... కానీ ఒక్కసారి ఇటువైపు చూసే దిక్కు మాత్రం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాగా, జిల్లా అధికారులు ఇటీవలే సుందరీకరణ పనుల పేరిట ఫుట్పాత్పై మీదకు కనబడేవిధంగా రంగులు వేసి చెట్లను పెంచేందుకు పెద్దపెద్ద కుండిలను ఏర్పాటు చేశారు. దీంతో ఫుట్పాత్పై నడిచే సాధారణ ప్రజలకు ఫుట్పాత్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫుట్పాత్పై నడవలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పైన మెరుగులు లోపట పురుగులు అనే చందంగా బ్రిడ్జిపై రంగులు వేసి ఇరుపక్కల చెట్లుపెట్టేందుకు కుండీలు ఏర్పాటు చేసిన అధికారులు అదేవిధంగా బిడ్జికి ఇరుపక్కల ఉన్న సబ్వే మెట్ల మార్గం వారికి కనపడటం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనికి సంబంధించిన ఒక్క ప్రజాప్రతినిధి కూడా నోరు మెదపక పోవడంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు బ్రిడ్జికి సంబంధించిన సబ్వే మెట్ల మార్గంకు మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.





# పట్టుబడిన అడవి దొంగలు!

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చెను. ప్రభాతవార్త కంట పడగా అడవి నరికివేతను శీర్షిక రూపంలో ప్రచురించెను. మూడు రోజుల క్రితం వార్త దినపత్రికలో ప్రచురితం కావడంపై అడవిశాఖ ఉన్నతాధికారులు దృష్టి పెట్టి నరికివేతకు గురైన ప్రాంతాన్ని గుర్తించేందుకు గాను ఒక సెక్షన్ అధికారి, ఇద్దరు మహిళా బీట్ అధికారులను అందుకు పంపించెను. మంగళవారం రోజు బీరెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లకామారానికి దక్షిణవైపు గల రాంపురం బీట్లో సందర్శించెను. అప్పటికే చెట్లు నరికివేయబడిన ప్రదేశం వారి కంట పడింది. ఆ ప్రదేశాన్ని పంచనామా నిర్వహించి ఇందుకు కారకులెవరని ఆరా తీసెను. కామారం వెళ్ళి అందుకు బాధ్యులు ఎవరని రహస్యంగా కూపి లాగిరి. మల్లేషం, మహేష్, భీంకార్ శ్రీనివాస్ అనే ముగ్గురు యువకులు అడవి నరికివేతకు పాల్పడినట్లు వాళ్ళ దృష్టికి వచ్చెను. ఈ క్రమంలో వాళ్ళ ఇండ్ల వద్దకు వెళ్ళి ఈ విషయంపై నిలదీశారు. అడవి నరికివేసింది తామేనని, పోడు సాగుకోసం అడవిని నరికివేశామని, అయితే ఏమిటని బుకాయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో అడవిశాఖ అధికారులు బేస్ క్యాంపు సిబ్బందితో కలిసి పంచినామా రిపోర్టును తాడ్వాయి రేంజ్ కార్యాలయానికి వచ్చి పై అధికారులకు సమర్పించారు. అడవి నరికివేతకు పాల్పడిన ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసి పై అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. ఫారెస్టు అధికారుల పంచినామా రిపోర్టు ఆధారంగా బుధవారం నాడు పోలీసు స్టేషన్లో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి సాగర్, బీట్ అధికారి అంజలి మాట్లాడుతూ .. అడవి నరికివేతకు పాల్పడ్డ వ్యక్తులు ఎవరైనప్పటికి శిక్ష నుండి తప్పించుకోరని, అందుకు బాధ్యులను చేస్తూ కఠినంగా శిక్షించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జీవకోటి మానవులకు దోహదపడే అడవులను నరికివేస్తే జీవిత కాలం అంతా జైలులోనే మగ్గాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు అవగాహనతో అడవులను పెంచుటకు కృషి చేయాలే కానీ తమకు నీడను ఇచ్చే చెట్లను నరికి వేయవద్దని సూచించారు. సెక్షన్ అధికారి .. ఇద్దరు మహిళా బీట్ అధికారులపై ఉన్నతాధికారులు అభినందించారు.

# బయ్యారం పెద్దచెరువులో దొంగలు పడ్డారు

(మొదటి పేజీ తరువాయి..)



ఈ అధికారులు ఎంతటి కటినాత్ములు అంటే వానకాలం పంటల సమయంలో చివరి తడికోసం కోటగడ్డ రైతులు ఇరిగేషన్ ఎఈ, డిఈలను వేడుకున్నా ససేమిరా అంటూ తూము తెరవలేదు.పంటకు నీరందక పోవడంతో దిగుబడి తగ్గిందని రైతు రఘు తెలిపారు. కాని ఇప్పుడు ఏపంటలు లేవు ఉన్నది ఒక్కటే పంట అది చెరువులో ఉన్న చేపల పంట. రైతులు తమ వరికి చివరితడి కావాలని అడిగినా కనికరం లేని ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం చేపలోల్లకోసం నిండుగా ఉన్న చెరువును కాళీ చేస్తున్నారు. చెరువులో ఉన్న నీటిని కాపాడాల్సి న అధికారులే షట్టర్ తాళం తీసి వృదాగా నీటిని వదులుతున్నారు.పగులు మాత్రం షెట్టర్లకు తాళం వేసి చీకటి పడిన తర్వాత తాళం(బావులు) తీసి షట్టర్లను లేపడం గత వారం రోజులుగా ఈ తతంగం కొనసాగుతున్నది.రైతులు ఎందుకు నీటిని వృద్దాగా వదులు తున్నారు, ఏలాంటి పంటలు కూడా లేవు గదా అంటే సమాదానంలేదు.వాళ్లను అడిగేవారు లేరు పోని పై అదికారులైనా స్పందిస్తారు అనుకుంటే అది కూడాలేదు. స్థానికంగా తహాశీల్దార్ ఉంటాడు గ్రామకార్యదర్శి,సర్పంచ్ యంపిటిపి యంపిపి వైఎస్ యంపిపిలు వివిద పార్టీలనాయకులు కార్యకర్తలు ఉంటారు కాని నోరు మెదపరు అనుమతి లేకుండానే నీరు వృద్దాగా పోతున్నా, పట్టింపులేదు .దీంతో ప్రజల్లో అదికారులపైనా ప్రజాప్రతినిదుల తీరుపైననే అనుమానాలు వ్యక్తం చేస్తూ ఇద్దరు కుమ్మక్కైచెరువులోని నీటిని బైటకు పంపిస్తున్నారా, అనే బావనలో ఉన్నారు.ఎందుకంటే వారం రోజులుగా రోజు రాత్రి పూట తూములను తెరవడం పొద్దునే మూయడం చేస్తుంటే కావాలనే చేస్తున్నారని పిస్తుంది.మీడియం ప్రాజెక్టులోఉన్ననీటిని కూడా కాపాడలేకపోతే చిన్నచిన్న కుంటల్లో చెరువుల్లోఉన్న నీటిని ఏమి కాపాడుతారు. ఒకవేళ్ల ఇరిగేషన్ శాఖకు సంబందంలేకుండా ఎవ్వరైనా షటెర్లుతెరిచి ఉంటే కేసులు నమోదు చెయ్యవచ్చుకానిఅలా జరగటంలేద ఎంటేనే అర్దం చేసుకోవచ్చు. అదికారుల సహకారంతోనే 5రోజలు క్రితం వెంకట్రాంపురం జిపిపరిదిలో ఉన్న దొమ్మరిదాని చెరువులో జెసిబి తో చెరువు మట్టిని తరలించారనేఅరోపణలు ఉండనే ఉన్నవి. ఈ చెరువు నుండి గతంలో కూడా పొక్లెనర్తో 4టిప్పర్లు ,ట్రాక్టర్లతో మట్టిని తరలించినవిషయం అగ్రామపంచాయితీ సర్పంచ్, ఉపసర్పంచ్లు పోటోలువీడియోను ఇరిగేషన్,తహాశీల్దార్ చివరికి కలెక్టర్కుకూడా సమాచారం ఇస్తే ఎలాంటి చర్యలులేకపోగా సమాచారం ఇచ్చిన,సర్పంచ్ , ఉపసర్పంచ్ను వార్తలు రాసిన రిపోర్టర్కే ఇబ్బంది ఏర్పడింది. అదికారుల అండఉంటే ఏదైనా సాద్యమేఅనేరీతిలో ఉంది ప్రస్తుత స్థితి అసలే ఈ సారి ఎండలతీవ్రత బాగాఉంటుందని ఒకవైపు చెబుతున్న ఈ తరణంలో ఉన్ననీటిని వృద్దాకాకుండా కాపాడుకుంటే వేడిని తగ్గించుకోవచ్చు అదేవిదంగా చెరువు చుట్టపక్కల ఉన్న గ్రామాలలో భూగర్బజలాలు అడుగంటకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. ఇది ఏమి పట్టని ఇరిగేషన్ శాఖ కాసులకు కక్కుర్తి పడి నీటిని బైటకు వదులుతున్నారనే అరోపణలు వస్తున్నాయి. అందు వృద్దాగా పోతున్న నీరే సజీవ సాక్ష్యం చేపలు ఈనెల చివరన గాని లేదంటె ఏప్రిల్లో చేపలను పట్టాల్సి ఉంటుంది అయితే ప్రస్తుతం ఉన్న నీరు యదావిదిగా ఉంటే చేపలు పట్టడం సాద్యంకాదు. అందుకుని కనీసం 5అడుగులనీరు బైటకు పోతే చెరువులో 4నుంచి 5అడుగుల లోపున నీరు ఉన్నా ఇబ్బంది ఉండదు చేపలు పట్టుకోవడానికి అనువుగా ఉండాలి అంటే 5అడుగుల లోపే నీరు ఉండాల్సి ఉంటుంది ఎక్కువగానీరు ఉంటే చేపలు వలలకు చిక్కకపోవచ్చు.ప్రస్తుతం ఉన్న నీటిని మరల కొత్తనీరు చెరువులోకి వచ్చెదాక ఉండాల్సి ఉంటుంది. ఎందుకంటే ఏలాంటి పంటలు లేవు.కేవలం చేపలకోసమే ఈ చెరువునీటిని లూటిచేస్తున్నారనే అరోపణలకు మాత్రం బలం చేకూరుతుంది నీటిని కాపాడాల్సి న ఇరిగేషన్ అదికారులే ఇలా నీటిని వృద్దాగా బైటకు పంపిస్తే ఎవ్వరితో చెప్పుకోవాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.ఉన్ననీటినైనా కాపాడుతారో లేదంటే యదావిదిగానే వృద్దా చేస్తారో చూడాలి.

### చివరికి తడికి ఇవ్వలేదు ఇప్పుడు ఎలాఎవ్వరికోసం

### రైతు రఘు

వానకాంలోనే తమ చివరితడికోసం నీరుకావాలి అని ఇరిగేషన్ ఎఇ, డిఇలను అడిగితే కుదరదు పైఅదికారులుఒప్పుకోరు అన్న మీరే ఇప్పుడు ఎలాంటి పంటలు లేవ్ఫ ఎవ్వరికోసం చెరువులోని నీటిని ఎందుకు లూటి చేస్తున్నారని కోటగడ్డకు చెందినరైతు రఘు ప్రశ్నించాడు.చివరితడి లేకపోవడంతో తమ పంటదిగుడి తగ్గిందని అన్నాడు. అవసరంలేని సమయం అదేవిదంగా చెరువవులో ఉండాల్సి నీరు ఎలా బయటకు వస్తున్నవి తాళాలు ఎవ్వరివద్ద ఉన్నవి.వారం రోజులుగా రాత్రిపూట నీరును వదులుతుంటే ఎవ్వరూ పట్టించుకోరా ఎవ్వరికోసం నీటిని వృద్దాచేస్తుండ్రో అనే విషయంను ప్రజలు తెలపాలని బాద్యులపై చర్యలు తీసుకోవాలని రైతు కోరాడు.

# అటవీశాఖ అధికారులను కత్తులు, గొడ్డళ్లతో తరిమిన గుత్తికోయలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంఘటనతో రెండు జిల్లాల అటవీశాఖ అధికారులు భయాందోళనల నడుమ ఆవేదన చెందుతున్నారు. గుత్తికోయలు అటవీ సంపదను కొల్లగొడుతున్నారని, అడవులను కాపాడటం వారి విద్యుక్త ధర్మం కావడంతో గుత్తికోయల చర్యలను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. ఇది జీర్ణించుకోలేని గుత్తికోయలు మారణాయుధాలతో దాడులకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. కొత్తగూడ అటవీ రేంజ్ రాంపూర్ నార్త్ బీట్ తాడ్వాయి మండలం జగ్గన్నగూడెం సమీపం వరకు విస్తరించి ఉంది. ఇక్కడ బూడిద గడ్డ ప్రాంతంలో కొందరు గుత్తికోయలు పోడు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. గిరిజనులు పోడు చేసుకుంటున్న తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ట్రెంచ్ కొట్టేందుకు కొత్తగూడ ఎఫ్ఆర్ఓ ఓటాయి సెక్షన్ పరిధిలోని అధికారులు ప్రొక్లెయిన్ మిషన్ పంపించారు. దట్టమైన అటవీ ప్రాంతం అయినందున అక్కడ సెల్ ఫోన్ల సిగ్నల్ ఉండదు. దట్టమైన అడవిని దాటి అధికారులు అక్కడికి వెళ్లారు. అధికారులు పనులు ప్రారంభించేందుకు సమాయాత్తం అవుతుండగా, అది గమనించిన గుత్తికోయలు ఒక్కసారి కత్తులు, గొడ్డళ్లు, కొడవళ్లతో అధికారులపై తిరగబడి దాడికి యత్నించారు. దీనితో అటవీశాఖ అధికారులు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని మిషన్తో సహ పరారయ్యారు. ప్రొక్లెయిన్ మిషన్ను అక్కడే అటవీ ప్రాంతంలో ఉన్న వాచ్ టవర్ వద్ద దాచి అధికారులు రేంజ్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా పంపిన ఎఫ్ఆర్ఓ పై సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఎఫ్ ఆర్వో శ్రీనివాస రావు గుత్తికోయలు దాడి చేసి గొంతు కోసి చంపిన సంఘటన మరువకముందే ఈ ఘటన జరుగడం అటవీశాఖ అధికారుల్లో తీవ్ర కలకలం రేకెత్తుతుంది. దాడికి యత్నించిన గుత్తికోయలపై అటవీశాఖ అధికారులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# టీ.బి వ్యాధి నిర్మూలనకు సమిష్టి కృషి చేయాలి

ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్

గ్రేటర్ వరంగల్ జిల్లా 13వ డివిజన్లోని దేశాయిపేట పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం టీ.బి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్కుమార్ జోషి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబి వ్యాధిపై మహిళా సంఘాలు,ఆర్పీలు,ఏఎన్ఎంలు విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రతి ఒక్కరికి వ్యాధిగ్రస్తులకు మనోధైర్యాన్ని కల్పించి తమ వంతు సహకారం అందించాలని తెలిపారు.సదస్సులో మెడికల్ ఆఫీసర్ డా.టి.భరత్ కుమార్ మాట్లాడుతూ టి.బి వ్యాధి అనేది అంటూ వ్యాధి కాదని వ్యాధికి పరీక్షలు వైద్యులచే చేయించుకొని మందులు ఉచితంగా పొందవచ్చునని పూర్తి కోర్సు వాడితే వ్యాధి నయమవుతుందని ఈ వ్యాధి గురించి ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జన్ను కోర్నెలు, ఎయన్యంలు, ఆశకార్యకర్తలు, ఆర్పిలు, టీ.బి వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణులు ఉన్నతంగా ఎదిగేందుకు తోడ్పాటునందిస్తాం

తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ రూర్పు నియోజకవర్గంలోని మహేశ్వరి గార్డెన్స్లో నాయి బ్రాహ్మణ వరంగల్ తూర్పు అధ్యక్షుడు ఎలకంటి సతీష్కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాయిబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన, కాకతీయ పరపతి సంఘం మొదటి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు ఆత్మగౌరవంతో జీవించే విధంగా తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని వారందరు గొప్పగా ఎదగడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. నాయిబ్రాహ్మణ నాయకులు వారి సమస్యలు మా దృష్టికి తీసుకొచ్చారని వాటన్నింటిని పరిష్కార మార్గం చూపుతామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. నాయిబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సహకరిస్తానని, నిరుపేదలైన వారికి గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్, వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయిబ్రాహ్మణ అధ్యక్షులు ఎలగంటి సతీష్కుమార్, 61వ డివిజన్ అధ్యక్షులు రాములు, ఎడ్ల మురళి, శ్రీరాములు, సురేష్, కొత్తపెల్లి శ్రీనివాస్, సాంబయ్య, రమేష్, సింగారపు రమేష్, కుమారస్వామి, సమ్మెట వేణు, దశరథం, నాగరాజు, మామిడాల బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి పథకం కూలీల సంఖ్యను పెంచాలి

దుగ్గొండి, మార్చి 14, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులు వేగవంతం చేయాలని ఏపీడీ వసుమతి అన్నారు. మండలంలోని మందపల్లి, శివాజీ నగర్ గ్రామాల్లో మంగళవారం వన నర్సరీలను పరిశీలించారు. అనంతరం ఉపాధిహామి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను బాగా చూసుకోవాలన్నారు. వన నర్సరీలను చావకుండా పెంచాలన్నారు. అన్ని రకాల మొక్కలను పెంచుతున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను ఇచ్చే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో పని ప్రదేశాలు దత్తత చేసుకొని ప్రతి రోజు వందకు పైగా కూలీల సంఖ్యను పెంచాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి పనులు కల్పిస్తామన్నారు. పని ప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించాలన్నారు. బినామీ పేర్లు నమోదు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో




ఎంపిడివో కృష్ణప్రసాద్, సర్పంచ్ లింగంపెల్లి ఉమారవీందర్, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు ప్రదీప్‌కుమార్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



మండలంలోని కమ్మలపల్లి గ్రామ పంచాయతీ చక్రం తండాకు చెందిన అజ్మీర వీరన్న(38) సంవత్సరాలు ఉదయం తన పంట చేనుకు నీరు పెట్టడానికి వెళ్లి నీరు పారిస్తున్న సమయంలో గుండెపోటుతో కుప్పకూలి చేనులోనే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ మృతదేహం వద్దకు చేరుకున్నారు. మృతదేహానికి కమ్మపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక రాజన్న, పెండ్యాల మధు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ స్కాలర్‌షిప్‌కు మోడల్‌స్కూల్ విద్యార్థిని



చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ మోడల్ పాఠశాల విద్యార్థిని నేషనల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఇటీవల జరిగినా నేషన్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్‌లో పాఠశాలకు చెందిన మన్నెం స్రవంతి పాల్గొని ప్రతిభ చాటుకుందన్నారు. ఈ విద్యార్థినికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతినెల రూ.వెయ్యి చొప్పున నాలుగు సంవత్సరాల పాటు వారి వ్యక్తిగత ఖాతాలో జమ అవుతాయన్నారు. కాగా స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినిని మంగళవారం పాఠశాలలో సన్మానించి అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు కోటయ్య, కుమార్, శంకర్, అమీనా, సుల్తానా, భాగ్యలక్ష్మి, సుమలత, సంతోష్, శృతి, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపాంతో యువతి ఆత్మహత్య

ఖానాపురం, మార్చి 14, ప్రభాతవార్త




తండ్రి తిట్టాడని మనస్థాపానికి గురైన యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దబ్బీర్‌పేట గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం రేగ సాధిక(18) ఈ నెల 4వ తేదిన గ్రామం ఓ శుభకార్యం వద్ద ఉండగా రేపు పరీక్ష పెట్టుకొని చదువు కోవా అని మందలించడంతో మనస్థాపానికి గురైన యువతి పురుగుల మందు తాగిందని అన్నారు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిగా తరళించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందిందని తెలిపారు. మృతురాలి తండ్రి సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుద్ఘాతంతో వృద్ధ రైతు మృతి

గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త



వ్యవసాయబావి వద్ద విద్యుత్‌ఘాతానికి గురై ఓ వృద్ధరైతు మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని శ్రీహనుమాన్‌తండాలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన భూక్య రాములు (55) అనే గిరిజన వృద్ధ రైతు తమ పొలం వద్దకు వ్యవసాయబావి నీళ్లు పెట్టేందుకు మంగళవారం ఉదయం వెళ్ళాడు. అక్కడ వ్యవసాయ పంపుసెట్ ఆన్ చేసే క్రమంలో పేలిపోయి ఉన్న విద్యుత్ వైర్లు తగిలి విద్యుద్ఘాతానికి గురయ్యాడు. ఈ సంఘటనలో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడి కుమారుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.

# మైనర్ బాలికను అత్యాచారం చేసిన యువకుడి అరెస్ట్

**- ఏసీపీ డి.రఘుచందర్**

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి14 ప్రభాతవార్త :

ప్రేమ పేరుతో మైనర్ బాలికను అత్యాచారం చేసిన యువకుడిని అరెస్టు చేసినట్లు స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ డి.రంఘుచందర్ మంగళవారం తెలిపారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఓ గ్రామానికిచెందిన 16సంవత్సరాల బాలికను అదే గ్రామానికిచెందిన పెండ్లి ప్రశాంత్ (22) అనే యువకుడు గత సంవత్సరం ఆ బాలిక మొబైల్ నెంబర్ తీసుకుని మెసేజ్ చేస్తూ ప్రేమిస్తున్నానని, పెళ్లిచేసుకుంటానని చెప్పి బాలికను పలుమార్లు అత్యాచారం చేశాడని తెలిపారు. అలాగే ఈవిషయం ఎవరికైనా చెపితే వారు కలిసి దిగిన ఫోటోలు, వీడియోలు అందరికి పంపిస్తానని ఆ అమ్మాయిని యువకుడు బెదిరించడం జరిగిందన్నారు. ఈవిషయమై బాలిక తల్లి ఈనెల 12న స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని మంగళవారం నిందితుడు ప్రశాంత్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఏసీపీ తెలిపారు. కాగా, నిందితుడు ప్రశాంత్ గతంలో కూడా ఈ విధంగా ఒక బాలిక




ను కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన కేసులో అరెస్టు అయ్యాడని ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో సీఐ అల్లెరాఘవేందర్, ఎస్ఐ బండి శ్రావణ్‌కుమార్, కానిస్టేబుల్ నజీమ్, కుమారస్వామి, అనిల్ పాల్గొన్నారు.




## నాటు సారా రవాణా చేస్తూ పట్టుబడ్డ వ్యక్తి

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



నాటు సారా రవాణా చేస్తూ వ్యక్తి పట్టుబడిన సంఘటన మండలంలోని చర్లతండా శివారులో చోటు చేసుకుంది. జరుపుల హతిరాం, సుందర్ అనే వ్యక్తులు రవాణా చేస్తుండగా ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించగా హతిరాంను పోలీసులు అదుపులోకి తీసుకోగా సుందర్ అప్పటికే పారిపోయాడు. 80 లీటర్ల సాటుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. గతంలో బైండోవర్‌ను ఉల్లంఘించిన హతీరాంకు లక్ష రూపాయల జరిమానా విధించినట్లు వారు పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త

పురుగుల మందుతాగి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని బాపునగర్ గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన సంతోష్, కొద్ది రోజుల నుండి కుటుంబ కలహాలతో విసిగిపోయాడన్నారు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడన్నారు. వెంటనే స్థానికులు గమణించి నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారన్నారు. అప్పటికే ఆరోగ్యం విషమించి అతడు మృతిచెందారన్నారు. కాగా మృతుడి తండ్రి శంకర్, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు

## మృతుని కుటుంబానికి రేవూరి పరామర్శ

దుగ్గొండి, మార్చి 14, ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మిపురం గ్రామానికి చెందిన అంబంగొండ మొగిళి అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మృతుడి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుమారుడు అంబరగొండ రాజేశ్వర్‌రావును పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి ముకిడె ప్రభాకర్, బొల్లపల్లి రాము, రవీందర్, కృష్ణ, పెంచాల సతీష్, మహేష్, విశ్వనాథ్, శ్రీనివాస్, సంపత్, ఆనందరావు, సంజీవ రావు, నర్సింహరావు తదితరులు ఉన్నారు.

## తెలుగు ఉద్యోగుల సంఘం నాయకునికి ఘన సన్మానం

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



స్థానిక వేదవ్యాస విద్యాలయంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య సంఘం అద్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ ఆధ్వర్యంలో శుభకృత్ నామ పంచాంగం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి పురస్కరి ంచుకొని తెలంగాణ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికకాబడిన చెప్పేలా కృష్ణప్రసాద్- సునీత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్‌లో జరిగే బ్రహ్మగర్జన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. శ్రీకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సమస్యలపై ఎల్లవేళలా మీకు సహాయకరంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఎస్ రాష్ట్ర నాయకులు వాణి, శ్రీకాంత్, వామన్, వంశీధర్‌రావు, శశిధర్, నమిలికొండ కిరణ్‌కుమార్, చెప్పెల శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన కళశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త



కాటారం మండలంకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న ఎస్ఎస్‌సి 2021-22బ్యాచ్ విద్యార్థులు కళశాలకు రెండు నిలువెత్తు అంబేద్కర్ చిత్రపటాలను బహుకరించినట్లు ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ..భారత ప్రతి పౌరుడికి, ప్రతి విద్యార్థికి అంబేద్కర్ ఆదర్శ ప్రాయుడని, అంబేద్కర్ మహాశయుని ఆశయాలను ప్రతి ఒక్కరం కొనసాగించాలని కోరారు. కళశాలకు విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటాలను వితరణ చేయడం పట్ల ఉపాధ్యాయులు వారి ఆదర్శగుణాన్ని మెచ్చుకున్నారు. కళశాల వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, జే.శ్రీలత, జి.రాకేష్, కె.సంధ్యారాణి, కె.రాజయ్య, పి.కృష్ణమాచారి. పిడి మంతెన శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొలకెత్తని బ్యాగ్‌లో లోకల్ సీడ్స్ నాటాలి

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త



కాటారం మండలంలోని అంకుషాపూర్, బయ్యారం, మేడిపల్లి నర్సరీలను మంగళవారం కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సందర్శించారు. నర్సరీలలో మొలకెత్తని బ్యాగ్‌లో లోకల్ సీడ్ కానీ. పూల మొక్కల కొమ్మలను మందార, గులాబి, మల్లె, గన్నేరు మొదలగు మొక్కలను కటింగ్ చేసి నాటవలెనని, లోకల్ సీడ్ పెట్టవలెలనని, నర్సరీలలో గడ్డి తొలగించాలని సూచించారు. ప్రతి రోజూ రెండు పూటలా ఉదయం ఏడు గంటలకు, సాయంత్రం ఐదు గంటల తర్వాత నీటిని పట్టాలని తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిడిఓతో పాటు ఏపిఓ ఎన్.వెంకన్న, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రజిత, రాకేష్, నవ్యశ్రీ, వాచర్ల పాల్గొన్నారు.

## బిజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

మహముత్తారం, మార్చి 14, ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి శ్రీను బిజేపి మండల పార్టీ కార్యవర్గానికి మహేశ్వరం మండలం అభివృద్ధిపై ఓపెన్ ఛాలెంజ్ చేయడంతో మహముత్తారం మండల బిజేవైఎం నాయకులు బండం శ్రీకాంత్, గావిడి కుమార్, పోతెమ్ నగేష్‌లను ముందస్తు అరెస్ట్ చేసినట్లు మహముత్తారం ఎస్ఐ దాసరి సుధాకర్ మంగళవారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజేపి కార్యకర్తలను మహేశ్వరం రమ్మని పిలుపునివ్వగా అందులో భాగంగానే ముందస్తు అరెస్ట్ చేయడం జరిగిందని వారు తెలిపారు.



# వరి పొలాల్లో అగ్గితెగులుపై అవగాహన

మహముత్తారం, మార్చి 14, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని కేశవపూర్, నిమ్మగూడెం గ్రామాల్లో మంగళవారం వ్యవసాయాధికారి కె.సతీష్ వరి పొలాల్లో అగ్గి తెగులుపై అవగాహన కల్పించారు. తెగులు సోకినప్పుడు ఆకులపై మచ్చలు ఏర్పడి ఒకదానితో ఒకటి కలిసి పోయి ఆకులు ఎండిపోయి దూరం నుండి చూస్తే తగులబెట్టినట్లు కనిపిస్తాయన్నారు.

**-అనుకూల పరిస్థితులు :** నత్రజని సంబంధిత యూరియా, అమోనియా వంటి ఎరువులను అధికంగా వాడటం, మబ్బుతో కూడిన వాతావరణం, జల్లులు పడటం, పొలంలో మరియు పొలం గట్లపై గడ్డిజాతి మొక్కలు ఉండటం వల్ల వాటికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయని తెలిపారు.

**-నివారణ :** నివారణకు ట్రైసైక్లోజల్-0.6గ్రా లేదా ఐసోప్రోథయోలిన్ 1.5మీ.లీ. లేదా కాసుగా మైసిన్ 2.5మి.లీ/లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయాలని సూచించారు. యూరియా, అమోనియా వంటి ఎరువులను తెగులు ఉన్న సమయంలో వాడరాదన్నారు. పోటాష్ ఎరువును సమయంలో వాడాలన్నారు. తెగులు తగ్గుముఖం పట్టిన తరువాత యూరియా లేదా అమోనియా ఎరువులు వాడాలని సూచించారు.

## ఇండ్ల స్థలాలకు పట్టాలు అందజేత

మహముత్తారం, మార్చి 14, ప్రభాతవార్త



ప్రభుత్వ స్థలంలో గతంలో ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారికి 58, 59 సర్క్యులర్‌లో భాగంగా పట్టాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు దరఖాస్తులు చేసుకున్న వారికి పట్టాలను అందజేశారు. ఈమేరకు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మహముత్తారం మండలం యామన్‌పలికలి చెందిన గోగికర్ రాజయ్య, ఆంకరి శ్రీనివాస్, బోర్లగూడెం గ్రామానికి చెందిన లక్ష్మీలకు పట్టాలను అందజేసినట్లు వారు తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు

**-చిట్యాల ఎస్ఐ కృష్ణ ప్రసాద్**

చిట్యాల, మార్చి 14, ప్రభాతవార్త

నేటి నుండి జరిగే ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 2వందల మీటర్ల దూరంలో పేరెంట్స్ ఉండాలని ఆదేశించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు 144సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయడం జరిగిందని పేర్కొన్నారు. తాసీల్దార్ 9గంటల నుండి 12గంటల వరకు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగడం కోసం అందరూ సహకరించాలని ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ కోరారు.

## అంగన్‌వాడీలో పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త

అంగన్‌వాడీలో పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని దస్తగిరిపల్లి, మేడిపల్లిలో గల అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనాన్ని, కోడి గుడ్లు, పాలు, బాలమృతం మొదలగు ఆహారం అందించాలని అన్నారు. సిలబస్ ప్రకారం పిల్లలకు పాఠాలు భోధించాలని, ఆటపాటలతో ఆడించవలెనని తెలిపారు. వారితో పాటు అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయాలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుని మృతికి సంతాపం

మహముత్తారం, మార్చి 14, ప్రభాతవార్త



కామారెడ్డి జిల్లా బీబీపేట్ గ్రామ పంచాయతీ కార్మికుడు (వాటర్‌మెన్) కొంగరి బాబు గ్రామ పంచాయతీ ఆవరణలో ఉరి వేసుకొని మరణించాడు. వారి మృతికి గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో మండల కారోబర్లు, పంచాయతీ సిబ్బంది వారి మృతికి సంతాపం తెలియజేశారు. మృతుని ఆత్మకు శాంతి కలుగాలని మౌనం పాటించినట్లు తెలిపారు. గత 5, 6నెలల నుండి జీతాలు రాకపోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితులకు లోనై ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని పంచాయతీ కార్మికుల సంఘ నాయకులు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం మహముత్తారం మండలకేంద్రంలో కారోబర్, సిబ్బంది విధులు బహిష్కరించి మండల పరిషత్ కార్యాలయంలో మౌనం పాటిస్తూ నిరసన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుడి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి అతని కుటుంబానికి నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరారు.

## రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఇసునం మహేందర్

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త



కేవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్‌ని రాష్ట్ర కమిటీ సభ్యునిగా నియమిస్తూ కేవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్ వెస్లీ, స్కైలాబ్ బాబులు నియామకాన్ని ప్రకటించినట్లు వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఇసునం మహేందర్ మాట్లాడారు. కేంద్రంలో బిజేపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లిందని, దళితులపైన దాడులు, కుల వివక్షత, మహిళలపైన అత్యచారాలు అధిక సంఖ్యలో పెరిగాయని, బిజేపితో భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని, మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశంలో శాంతి భద్రతలు లేకుండా చేస్తున్నారని, అన్ని రంగాలను ప్రయివేటు పరం చేస్తూ సామాన్య ప్రజలు బ్రతకలేని స్థితిలో నిత్యావసర సరుకుల ధరలు పెంచారని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే కుల మత, లింగ వివక్ష లేకుండా దేశం ప్రశాంతంగా ఉండాలంటే బిజేపిని గదెదన దించి గుణపాఠం చెప్పాలని అన్నారు. తన నియమాకాన్ని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# ఏదో ఒక రోజు మోడి జైలు కెళ్లడం ఖాయం

**-రాష్ట్రం నుండి బిజెపిని తరిమికొడుతాం**

**-ఎన్నికలల్లో సింగిల్ డిజిట్‌కు పరిమితం చేస్తాం**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

దేశంలో అవినీతి పనులకు కొమ్ము కాస్తున్న ప్రధాని నరేంద్రమోడి ఏదో ఒక రోజు జైలుకుకెళ్లడం ఖాయమని సీపిఐ రాష్ట్ర కార్యదర్శి కేనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం హనుమకొండలోని హరిత హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల నరేంద్రమోడి పాలనలో దేశంలో సుమారు 150లక్షల కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన మతతత్వ, అవినీతికర పార్టీ బిజెపి అని, బిజెపి హయాంలోనే విజయ్‌మాల్యా, లలిత్‌మోడి నుండి మొదలుకొని ఆధానీ వరకు లక్షల కోట్లు కొల్లగొట్టిన వారేనని అన్నారు. దేశంలో 58 మంది బిజెపి ఎంపిలు, 150మంది ఎమ్మెల్యేలపై అవినీతి కేసులు ఉన్నాయని తెలిపారు. అయినప్పటికి వారిపై కేసులు విచారణలు లేవని, బిజెపిలో చేరితే పునీతులు, లేదంటే సీబీఐ ఈడీ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో చిన్నచిన్న కుంభకోణాలకే ప్రభుత్వాలు కూలిపోయాయని, నేడు లక్షల కోట్ల అవినీతి జరిగినా పట్టింపు లేదని, చివరకు మోడి అమీత్‌షాపై కేసులున్నా సిబిఐ ఈడీ పట్టించుకోలేదని, ఇలాంటి రాజకీయ అవినీతి తిమంగళాలపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. 25 నుండి విభజన హామీలపై ప్రజాపోరుయాత్ర సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళపల్లి శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ నెల 25 నుండి ఏప్రిల్ 5 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీపీఐ ప్రజాపోరు యాత్ర నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లాల కార్యదర్శులు, కర్రె బిక్షపతి, మేకల రవి, బి.విజయ, సారథి, సిహెచ్, రాజిరెడ్డి, కే.రాజ్‌కుమార్, తోట మల్లికార్జున్‌రావు, నాయకులు, సయ్యద్ వలీ, ఉల్లా ఖాద్రీ, మండ సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్‌లో సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. మంగళవారం పోచమ్మకుంట పట్టణ ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య మహిళా క్లినిక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యాధికారిని ఏ విధంగా మహిళలకు సేవలందిస్తున్నారని, ఏఏ పరీక్షలు చేస్తున్నారని వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో ఆరోగ్య మహిళా క్లినిక్‌ను పోచమ్మకుంట, శాయంపేట ఆరోగ్య కేంద్రాలలో, సిద్దాపూర్, ఆత్మకూరు, గోపాలపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి మంగళవారం మహిళలకు సంబందించిన 8 అంశాలలో సేవలందిస్తున్నారని మహిళలకు బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ స్క్రీనింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. డా.బి. సాంబశివరావు, డిప్యూటి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎండి. యాకుబ్‌పాషా, పోచమ్మకుంట్ల పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.దీప్తి జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్‌రెడ్డి, ఆప్తాల్మిక అధికారి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటానికే పాదయాత్ర: నాయిని

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై,ఇచ్చిన హామీలను విస్మరించినందుకు,ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలను జాగృత పరచడానికి ఈ పాదయాత్ర అని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం 51 డివిజన్లో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోవర్గంలోని 51వ డివిజన్లో వెంకటేశ్వర దేవాలయం ప్రారంభమై తండా,జోటి మస్జిద్,డిజిబి చౌరస్తా, తిరుమల జంక్షన్, హౌసింగ్ బోర్డు, ఆర్ఎంహెచ్ హస్పిటల్, నక్కలగుట్ట, వాటర్ టాంక్ మీదుగా సాగులూ ల్యాండ్ మార్క్ హోటల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మోనిఫెస్టోలో పెట్టిన అంశాలను పక్కకు పెట్టి రోజుకో అంశాన్ని తెరపైకి తెచ్చి కాలం గడుపుతుంది ఈ బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కింది.గడిచిన 9 ఎండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్,ఐటీ మంత్రి కేటీఆర్‌లు వరంగల్ పర్యటన సందర్భాలలో అనేక ఉచిత హామీలిచ్చరు వాటికే మొక్షం లేదు నగరంలో అనేక చోట్ల వేసిన శిలాఫలకాలై ఇప్పటికీ అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయని అన్నారు.వరంగల్ నగరాన్ని వాషింగ్టన్ చేస్తామంటూ కేసీఆర్ ఇచ్చిన హామీ ఏమయింది? మధ్యలోనే ఆగిన స్మార్ట్ సిటీ పనులు,వరంగల్ వాసులకు అందుబాటులోని రాని నూతన అండర్ డ్రైనేజ్ వ్యవస్థ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒక డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని అన్నారు.ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం ఒక బియ్యం మాత్రమే ఇసుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొండా నాగరాజు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని అక్షారెడ్డి, కాంటేస్టెడ్ కార్పొరేటర్ తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ వైస్ చైర్మన్ సాయిరాం యాదవ్, మోబిన్, తిరుపతి, తండా రవి నాయక్, సతీష్ రెడ్డి, వైకుంటం, జగన్, అనిల్, సలీం, అఫ్జల్, అక్బర్, శ్రీనివాస్ రెడ్డి, నవీద్, వెంకట్ రెడ్డి, నర్సయ్య, వినోద, హేమ, అరుణ తదితరులు పాల్గొన్నారు.




## బమ్మెర ఓరుగల్లు సాహిత్యానికి పుట్టినిల్లు

**- హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలోని రామకృష్ణ పిరమిడ్ ధ్యాన్య కేంద్రంలో తెలంగాణ రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యంగ్య రచయిత హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ మాట్లాడుతూ.. బమ్మెర పోతన, దాశరథి లాంటి కవులను పుట్టినిల్లు అయినా ఓరుగల్లు పోరాటాల గడ్డ అని అన్నారు. నిజాం రాజును ఎదిరించిన దశరథి ధైర్యం యావత్ ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని, సాయుద పోరాటానికి మార్గదర్శకత్వం వహించిందని పేర్కొన్నారు. విద్వత్తుకు పుట్టినిల్లు అయిన తెలంగాణ ప్రజల అదృష్టవంతులని ఇక్కడ ఉర్దూ, తెలుగు రెండు బాషల రెండు కళ్లుగా ఉన్నాయని... ఆంధ్రకు చెందిన తనకు మాత్రం ఊర్దు మాదుర్యాన్ని చవిచూసే ఆ దృష్యానికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని లక్ష్మి, వేముల మమత, ఎర్ర ప్రసూన, ఫాతిమా, జహీరా, మాటేటి పురుషోత్తంరావు, కందకట్ల జనార్ధన్, మొగ్గం సుమన్, స్వరూపరాణి తదితర కవులు వివిధ సామాజిక అంశాలపై తాము రాసిన కవితలను గానం చేశారు. వెనిశెట్టి రవికుమార్ రాసిన నేనెరిగిన శంకర్‌నారాయణ అనే గ్రంధాన్ని ఈ సభలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితి విమర్శకులు పల్లెరు వీరస్వామి, పింగళి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బత్తిని చంద్రమౌళి, వేదాంత శ్రీదేవి, ప్రముఖ జర్నలిస్టు దేభోయిన శ్రీనివాస్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం వరంగల్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్మిడి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యఓఉరాలు వారణాసి, అంజనీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో సమస్యలను నియంత్రించాలి: సీఎండి

ప్రభాతవార్తప్రతిని- హన్మకొండ:

విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను అవంతరాలను మరమ్మత్తు చేసి నియంత్రించాలని సియండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం 16 జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు నాయిబ్రాహ్మణ, దోభీఘాట్, లాండ్రి సర్వీసులు పెండింగ్ ఉన్న యెడల వెంటనే మంజూరు చేయాలన్నారు. విధిగా హెడ్ క్వార్టర్‌లో ఉంటూ సేవలందించాలన్నారు. వినియోగదారులతో సత్సంబంధాలు మెరుగు పరచాలన్నారు. మెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించడానికి ప్రతి ఒక్కరు నిరంతరంగా కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పీజిఎంయలు సదర్‌లాల్, బి.అశోక్‌కుమార్, మదుసుధన్ తదితరులు పాల్గొన్నారు.






# హామీలు నెరవేరుస్తూ... అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ

**-చెన్నారావుపేటలో పలు ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే పెద్ది**

చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో ఎమ్మెల్యే మంగళవారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రం నుండి కోనాపురం మీదుగా ఉప్పరపల్లి వరకు చేపట్టనున్న బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు రూపాయలు 6.50 కోట్లు మంజూరి అయ్యాయి. అలాగే మండల కేంద్రంలో సీసీ రోడ్లకు కోటి 50లక్షలు మంజూరి అయ్యాయి. అట్టి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధిని పక్కదాని పట్టించాయన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుందన్నారు. ఎలాంటి వివక్షత లేకుండా అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. గిరిజన తండాలు, మారుమూల పల్లెలు అనే బేదం లేకుండా అభివృద్ధి చేవడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు.

**ఎమ్మెల్యేకు వైద్య సిబ్బంది సన్మానం..**

కాగా ఎమ్మెల్యే పెద్దిని వైద్య సిబ్బంది సన్మానించారు. చెన్నారావుపేట గ్రామంలో ఇటీవలే మంజూరి అయిన ఆరోగ్య ఉపకేంద్రానికి పక్కా భవనం నిర్మాణం పూర్తి అయింది. అట్టి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందుకు గాను ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. నర్సంపేట డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్, డా. సరోజన ఆధ్వర్యంలో సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

**మహిళలకు బహుమతుల పంపిణి..**

కాగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆధ్వర్యంలో మహిళలకు బహుమతులు పంపిణి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవలే క్రీడా పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారితో పాటు పాల్గొన్న వారందరికి బహుమతులు పంపిణి స్థానిక గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆశా జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో అందించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బానోతు పత్తినాయక్, గ్రామ సర్పంచ్, కుండె మల్లయ్య, వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, రైతుబందు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు హైమ, ఏపిఎం ఈశ్వరయ్య, ఉప్పరపల్లి ఎంపిటిసి విజేందర్‌రెడ్డి, సొసైటి వైస్ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య పాల్గొన్నారు.



# 50 ఆకుల తునికాకి కట్టకు ఐదు రూపాయలను చెల్లించాలి




నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

50 ఆకుల తునికాకి కట్టకు ఐదు రూపాయల రేటును చెల్లించాలని గత బోనస్ బకాయిలను కూలీలకు వెంటనే చెల్లించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గట్టి కృష్ణ, జక్కుల తిరుపతిలు డిమాండ్ చేశారు. మంగళవారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎఫ్ఆర్‌వోకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మండుటెండల్లో సేకరించి తెస్తున్నటువంటి తునికాకు మార్కెట్లో మంచి రేటుకు అమ్ముడు పోతున్నటువంటి పరిస్థితి ఉన్నప్పటికీ కాంట్రాక్టర్లు అమ్ముకొని కొట్లాది రూపాయలను లాభాలు గడిస్తున్నప్పటికీ కూలీలకు మాత్రం అతి తక్కువ రేట్లను చెల్లిస్తూ కూలీల శ్రమను దోచుకుంటూ వారిని దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో అడవిలో జరుగుతున్న విధ్వంసం వలన తునికాకు నోట్లు మాయమయ్యాయని ఫారెస్ట్ అధికారులు ఆంక్షల వలన ఉన్నంతలో పనులు కల్పడం దాదాపు నిలిచిపోయిందని ఆకు యొక్క నాణ్యత ఎదుగుదల బాగా తగ్గిపోయిందని ప్రభుత్వమే కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఆకు సేకరణకు నిరుత్సాహ పరుస్తుందని అన్నారు. అలాగే గత సంవత్సరాల కాలంలో పెండింగ్లో ఉన్నటువంటి కూలీల బోనస్‌లను ఇప్పటి వరకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు భోగి సారంగపాణి, డివిజన్ సహాయ కార్యదర్శి మల్లయ్య, డివిజన్ నాయకులు భద్రాద్రి, సాంబన్న, వెంకన్న, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు అన్నారు. రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో డీపీవో నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా బీబీపేటలో నాలుగు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న గ్రామపంచాయతీ కార్మికుడు కొంగరి బాబు కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, తక్షణమే వేతన పెంపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, జిల్లా నాయకులు మైదం పాణి, సాబీరికాని మోహన్, రాజేందర్, మనోహరచారి, జవహర్లాల్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవుడు నిత్యం వినియోగదారుడే

చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త



నిత్యం మానవుడు జరిపే కార్యకలాపాలని వినియోగదారులకు సంబంధించినవే అని వినియోగదారునికి ఏ రకమైన నష్టం వాటిల్లినా పరిహారం పొందవచ్చునని జిల్లా మానవ హక్కుదారుల కార్యదర్శి ఈగ సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో గల జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్న శిశువు నుండి స్మశానం వరకు ప్రతి మనిషి నిత్యం జరిపే కార్యకలాపాలన్నీ వినియోగదారులకు సంబంధించినవే అని అన్నారు. మనం డబ్బులు చెల్లించి ఏ వస్తువు కొన్న ప్రతి వస్తువుకు రసీదు రూపంలో అడిగి తీసుకునే అధికారం మనకు ఉందని అన్నారు. ఆ వస్తువుపై ఏవిధమైన నష్టం వాటిల్లిన ఆ యొక్క దస్తుదు యజబీనాపై కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక పౌరుడు ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి విద్యానికేతన్ ప్రధానోపాధ్యాయులు గోదాదేవి, ఉపాధ్యాయురాలు సరస్వతి, కవిత, రమ్యలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నెక్కొండ, మార్చి 14, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచి ముందుండాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మార్చి 8వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ నిర్వహించిన డివిజన్ లెవల్ మహిళా క్రీడోత్సవాల్లో కోకో కబడ్డీ, తాడు లాగుట, రంగోళి, రన్నింగ్, క్రీడల్లో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ ప్రైజెస్ ఆయా మండలాల వారిగా అందించారు. నెక్కొండ మండలంలో అన్ని గ్రామాలో నుండి క్రీడల్లో 1500 మంది మహిళా సోదరీమణులు పాల్గొనగా వారందరికీ బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని సవాళ్లుగా ముందుకు సాగుతున్నామన్నారు. సామాజిక ప్రగతిలో సగభాగం తనదిగా అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న మహిళా సోదరీమణులకు ఈ సందర్భంగా అందించే చిరుకానుక వారిని సాధికారత దిశగా ప్రోత్సహిస్తుందని భావిస్తున్నామన్నారు. మండల, డివిజన్ స్థాయిలో గెలుపొందిన విన్నర్స్ అండ్ రన్నర్స్ టీమ్స్ అన్నిటికీ కొద్ది రోజుల క్రితం నర్సంపేట కేంద్రంగా ప్రైజ్ మనీ, షీల్డ్ అందించారు. రాజకీయాలకతీతంగా స్నేహపూర్వక వాతావరణంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో నాలుగు రోజుల పాటు నిర్విరామంగా నిర్వహించిన క్రీడల్లో ఊహించని స్థాయిలో ఎక్కువ మంది పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, నెక్కొండ మండల ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, జడ్పిటిసి లావుడ్య సరోజన, హరికిషన్, మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, స్పోర్ట్స్ ఇంచార్జ్ మారం రాము, కొమ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, దాసరి శ్రీనివాస్, గరికపాటి హనుమంతరావు, కొమ్మారెడ్డి, రుక్మిణి, క్లస్టర్ బాధ్యులు, ఏపీఎం, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళ సమాఖ్య అధ్యక్షులు, సంఘాలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎండాకాలం పంటలకు సమృద్ధిగా నీరు అందిస్తాం

**- రైతులు నీటి వృధాను అరికట్టాలి -పంట పొలాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి - నియోజకవర్గ సాగునీటి అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని రైతుల పంట పొలాలకు సాగునీరు అందిస్తున్న రంగయ్య చెరువు, పాకాల చెరువు, మాధన్నపేట చెరువు, ఎస్ఆర్ఎస్పీ కాలువలు, డీబీఎం 38, 40అండ్ 48 కాలువలలో ఇతర చెరువులతో నీటి లభ్యతపైన నేడు నియోజకవర్గ ఇరిగేషన్ అధికారులతో క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నర్సంపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఎండాకాలం వంట సాగు చేయబడుతుంది. పాఖాల చెరువు కింద 100శాతం ఆయకట్టుకు నీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు కాలువల కింద మొక్కజొన్న ఎక్కువ సాగు చేయబడుతుంది. నీరు కూడా ఎక్కువ అవసరం ఉన్నది కావున నీటి వృధాను అరికట్టి పొదుపుగా నీటిని వాడుకోవాలని రైతులను వ్యక్తిగతంగా కోరారు. సమీక్షలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఇరిగేషన్ ఎస్ఇ, ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# మధ్యపాననిషేధం మూడునాళ్ళ ముచ్చటేనా..?

**నేడు ఆగ్రామంలో ఏరులై పారుతున్న మధ్యం**

**మువకులు పట్టు కోల్పోతున్నారా**

**సహకరించని గ్రామస్తులు**

**ఆగ్రామంలో 20కిపైగా బిల్ట్ షాపులు**



మంగపేట మార్చి14, ప్రభాతవార్త

మాగ్రామంలోకి మధ్యం, గుడుంబా రానీయం వస్తే జరిమానా విధిస్తాం, అంటూ సుమారు 3నెలలు గ్రామంలో బెల్ట్ షాపులపై, గుడుంబా స్థావరాలపై దాలు చేస్తూ హాల్‌చల్ చేసిన యువత నేడు స్థానికులు సహకరించక పోవడంతో చేతులెత్తేశారు. ఆగ్రామంలో మధ్యం గుడుంబా ఏరులై పారుతుంది. అడుగడుగునా బెల్ట్ షాపులు, గుడుంబా అడ్డాలులే దర్శనమిస్తున్నాయి. సామాన్యులు మధ్యానికి బానిసై అర్ధాష్యుతో మృతి చెందుతున్నారు. వారికి ఉన్న పొలాలు, ఇల్లు, బంగారం, ఇంట్లో వస్తువులు సైతం తాకట్టు పెట్టి మరీ మధ్యం త్రాగుతున్నారు. ఇంటి యజమాని మృతి చెందడంతో వందలాధి కుటుంబాలు రోడ్డున పడ్డాయి, వారి పిల్లలు చదువు మానేసి కూలి పనులకు వెళ్ళుతున్నారు. పెళ్ళీడుకొచ్చిన పిల్లలకు పెళ్ళిల్లు కాక ఇబ్బందులు పడుతున్నారు. అయినా తాగుబోతు రాయుళ్ళలో మారు ్ర రావడం లేదు. కట్టడి చేయాల్సి న అధికారులు నిద్రావస్థలో ఉండటంతో బెల్ట్ షాపులకు రెక్కలు వస్తున్నాయి. ప్రతీ నెల వచ్చి మాముళ్ళు తీసుకుని వెళ్ళడానికి మాత్రం అధికారులు గ్రామాలల్లో తిరుగుతున్నారు.

వివరాల్లోకి వెళ్ళితే మంగపేట మండలంలో మధ్యం షాపులను ప్రభుత్వం కెటాయించక పోవడంతో ఏటూర్‌నాగారం, రాంనగర్, కాటాపూర్ నుండి పెద్ద ఎత్తున వాహనాల్లో మధ్యాన్ని పగలు, రాత్రి తేడా లేకుండా సరఫరా చేస్తున్నారు. దీనితో గ్రామాలల్లో మధ్యం విచ్చలవిడి అయ్యిందని, దీనిని ఏవిధంగానైనా అరికట్టాలని మండలంలోని నర్సింహా సాగర్-గాంధీనగర్ గ్రామాలల్లోని యువకులు మందుకు వచ్చి సమావేశాన్ని ఏర్పాటు చేసి షాపులు నడిపే వారికి 15రోజుల సమయాన్ని ఇచ్చి మళ్ళీ మధ్యాన్ని గ్రామంలోకి తీసుకు వచ్చినా, అమ్మినా జరిమానా విధిస్తామని గ్రామస్తుల అందరి సమక్షంలో తీర్మాణం చేశారు. అది మూడు నాళ్ళ ముచ్చటే అయ్యింది. సుమారు 3నెలలు గ్రామాల్లో తిరిగి దొరికిన మధ్యాన్ని పగుల కొట్టడం, వారిని హెచ్చరించడం చేసిన యువకులు ఇతర ప్రాంతాల ను ండి వచ్చిన మధ్యాన్ని సైతం పట్టుకుని వెనక్కు పంపించారు. మధ్యం వ్యాపారులు సైతం దీనిపై దృష్టి సారించారు. దానిని పూర్తి స్థాయిలో చేయలేక పోయలేక చేతులెత్తేశారు. నేడు ఆగ్రామాలల్లో అడుగడుగునా బెల్ట్ షాపులు, గుడుంబా తయారీ కేంద్రాలే దర్శన మిస్తున్నాయి. నిత్యం ఉదయం నుండే గ్రామస్తులు మధ్యం మత్తులో ఊగుతున్నారు. నేడు యువత తలుచుకుంటే సాదించ లేనిది, సాధ్యం కానిది లేదు అయితే ఈమధ్యపాన నిషేధం మాడునాళ్ళ ముచ్చటే అయ్యింది. గ్రామస్తులు, యువకులు మధ్యం మాఫియాకు తలోగ్గారా లేక ఎందుకులే అని వదిలేశారా అన్నది ప్రశ్నార్ధకం ప్రజల్లో చైతన్యం రానిదే ఇటువంటి కార్యక్రమాలు విజయవంతం కావన్న నిజాన్ని

# అక్రమ అరెస్టలతో ఉద్యమాన్ని ఆపలేరు

**-బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు**



గోవిందరావుపేట ప్రభాతవార్త:

ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు అన్నారు. మంగళవారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్‌లో మండల బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టు నిరసిస్తూ తేజరాజు మాట్లాడుతూ.. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్న పత్రాల లీకేజీకి నిరసనగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం కోసం వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకుని ఉదయం 5 గంటలకే పోలీసులు ఇళ్ళలోకి వచ్చి ముందస్తు అరెస్టు చేసి పసర పోలీస్ స్టేషన్‌కి తరలించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎన్నో ఎళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది తెలంగాణ నిరుద్యోగుల యువకుల విద్యార్ధుల జీవితాలతో ముడిపడి ఉన్న ఉద్యోగాలకు సంబంధించిన పరీక్ష పత్రాలు లీక్ కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వందలాది మంది యువకుల విద్యార్ధుల ప్రాణ త్యాగలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో ఉద్యోగ ఖాళీలను గుర్తించి ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడంలో ఘోరంగా విఫలమైన ఇచ్చిన నోటిఫికేషన్‌లో సైతం తప్పుడు ప్రశ్నలు నియమాలు నిబంధనలను తప్పుల తడకాగా మార్చి గ్రామీణ పేద విద్యార్ధులను తీవ్ర ఆందోళనకు గురి చేయడమే కాకుండా చివరకు కనీసం ప్రశ్న పత్రాలు రక్షించడంలో తమ చేతగాని తనన్ని అలసత్వాన్ని బహిర్గతం చేశారు. బీజేపీ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన నియామకాల ప్రక్రియలో పరీక్ష పత్రాల లీక్ అవడాన్ని భారతీయ జనతా పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని ప్రశన్న పత్రాల లీక్‌లో నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా సెక్రెటరీ బద్దం జనార్ధన్, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి రమేష్, కోశాధికారి బైరి మహిపాల్‌రెడ్డి, పసుపులేటి కిరణ్ మనోహార్, కిషోర్‌లు పాల్గొన్నారు.

# పేదింటి మహిళకు అండగా కళ్యాణలక్ష్మి

**-ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్**



గోవిందరావుపేట ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు ఐక్యవేదిక భవనంలో మంగళవారం 22 మంది లబ్ధిదారులకు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను జడ్పీ చైర్మన్ జగదీష్ అందజేశారు. కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. చెక్కుల పంపిణీ అనంతరం జగదీష్ మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అని రంగాలలో అభివృద్ధి చెందడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఈ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని వారు అన్నారు. ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావుడియా లక్ష్మీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, స్థానిక ఎమ్మార్వో అల్లం రాజకుమార్ ఎంపీడీఓ జె.ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సూరపనేని సాయికుమార్, తాడ్వాయి జెడ్పిటిసి బడే నాగజ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి లాకవత్ నరసింహా నాయక్ ఎంపీటీసీ ఆల్లూరి శ్రీనివాసరావు, చాపల ఉమాదేవి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, మండల మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎన్.పూర్ణచందర్, అక్కినపల్లి రమేష్, సర్పంచ్ మోహన్ రాథోడ్, ఇక అంజిబాబు, సింగం శ్రీలత, స్వాతి హగా, పిఎసిఎస్ దూడెపాక రాజేందర్, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ లకావత్ చందులాల్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు, హనుమ, బిక్కు, సారయ్య, స్వామి, శ్యామ్, రెవెన్యూ సిబ్బంది, మహిళలు, వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ములుగు వార్త**

## టీబీ రహిత జిల్లా గా మార్చాలి

**డా. అనిత**



వెంకటాపూర్, మార్చి 14, ప్రభాతవార్త :

ములుగు జిల్లాను టిబి రహిత జిల్లా గా మార్చాలని, ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పల్లె దవఖాన డా. అనిత అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జాతీయ టిబి నిర్మూల దినోత్సవం పురస్కరించుకొని వైద్య సిబ్బంది, గ్రామస్థులు కలిసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అనిత మాట్లాడుతూ వ్యాధి సోకిన వారు చికిత్స చేయించుకోవాలని తెలిపారు. మూడు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధికి ఉచింతంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తారని ఆమె తెలిపారు. ఈ ర్యాలీలో ఆయుర్వేద వైద్యులు డా. మహబూబ్ పాషా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, స్టాఫ్ నర్స్‌లు జ్యోతి, సంధ్య, ఫార్మసిస్ట్ రాజమణి, ఎల్.టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు డెస్క్ టేబుల్స్ బహుకరించిన వార్డు సభ్యులు

**అభినందించిన ఎంఈఓ, సర్పంచ్, హెచ్‌ఎంలు**



ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని గుర్తూరు తండ ప్రాథమిక పాఠశాలకు వార్డు సభ్యులు జ్యోషి సుమారు రూ. 10 వేల విలువచేసే డెస్క్ బెంచీలు, రౌండ్ టేబుల్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్రి నటరాజ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అమర్ సింగ్, ఎంఈఓ సామల శ్రీనివాస్‌లు గ్రామస్థులతో కలిసి శాలువా, పూలదండతో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సామల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నటరాజ్, ఉపాధ్యాయురాలు ఎడవల్లి రోహిణి, విద్యార్థుల తల్లిద ండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను కాపాడుకోవాలి

### విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

### మెనూ ప్రకారం భోజనాన్ని బాలికలకు అందించాలి

**నల్లబెల్లి, మార్చి 14, ప్రభాతవార్త**

ఐటిడిఏ పివో అంఖిత్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉన్న బాలికల ఆశ్రమ పాఠశాలలను ఉపాధ్యాయులు కాపాడుకోవడంతో పాటు వాటి విశిష్టతను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలని ఐటిడీఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి, ఐఏఎల్ అంఖిత్ పేర్కొన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గురుకుల పాఠశాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించడంతో పాటు కంప్యూటర్ గదిని పరిశీలించి విద్యార్థులకు కంప్యూటర్‌పై ఉన్న పట్టును ఎంత వరకు ఉందో స్థానిక ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు ఆయా సబ్జెక్టులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. రాభోయే పబ్లిక్ పరీక్షల్లో బాలికలు జీపీఏ 10/10 నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. భోజనశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. భోజన ఏర్పాట్లు, నాణ్యత సంబందిత విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం బాలికలకు సక్రమంగా అందించాలని ఆయన సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కూరగాయల సాగు వంటశాలకు దగ్గరనే ఉండే విధంగా చూసుకోవాలని వార్డెన్‌ను అదేశించారు. ఆరోగ్య స్థితిగతులు, మినరల్ ఆర్వో నీటిని మిషన్ భగీరథ నీరు ఉపయోగిస్తున్నారా లేదా అని ఆయన తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని ఆయన సూచించారు. వీరి వెంట ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# జిల్లాలో ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

### హాజరు కానున్న 9233 మంది విద్యార్థులు

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ

**గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఇంటర్ పరీక్షలకు గాను జిల్లా వ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిల్లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు కలిసి మొత్తం 19 కళాశాలలకు చెందిన 9233 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రథమ సంవత్సర ఇంటర్మీడియట్‌కు సంబంధించి రెగ్యులర్ విదార్థులు 3565 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1385 మంది హాజరు కానున్నారని, అదేవిధంగా ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్‌లో రెగ్యులర్ విద్యార్థులు 3943 మంది, ఒకేషనల్ విద్యార్థులు 340 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 19 పరీక్షా కేంద్రాలకు 19 మంది చొప్పున ఛీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులను, 250 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు డిఐఇఒ తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టిసింగ్ లేకుండా ఒక టీం ఫ్లయింగ్‌స్క్వాడ్‌తో పాటు నలుగురితో కూడిన రెండు సిట్టింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 15 నుండి ప్రథమ, 16 నుండి ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతాయని, పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నిర్ధేశించిన సమయానికి విధిగా విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉండాలని, ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించబోరని తెలిపారు.



విద్యార్థులు తమ విద్యా సంస్థల యూనిఫామ్స్ ధరించి రావద్దని, సెల్ ఫోన్లు అనుమతించబోరని, హాల్ టికెట్లు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిట్టింగ్ ఏర్పాట్లు, మంచినీరు, టాయిలెట్స్, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గదుల్లో ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు.

**గూడూరులో...**

గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ప్రథమ సంవత్సరం 1229 మంది, ద్వితీయ సంవత్సరం 1028 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల కళాశాల, కస్తూర్బా బాలికల కళాశాల, సరయు జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు గూడూరు కేంద్రంలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

# మెడికల్ కాలేజీ ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పట్టణంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం తరగతుల ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీ ఏర్పాట్లకోసం పీజీ బ్లాక్, ఫిజిక్స్ బ్లాక్‌లలో కలిపి ఎనిమిది రూములను కేటాయించారు. అట్టి పనులను తరగతుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలనలో భాగంగా మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కాలేజీ ఏర్పాటు కోసం మౌలిక వసతుల కల్పన సిద్ధం ఏయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నేటి నుంచి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లు తనిఖీ చేశారు. రూములలో టేబుల్స్, విద్యుత్, తాగునీరు సదుపాయాలను పరిశీలించారు. ప్రభుత్వ సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇప్పటికే పలుదఫాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించామని పరీక్షల సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీఐఈవో బి.శ్రీనివాస్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలరావు, ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, పరిపాలన అధికారి సులేమాన్, స్థానిక తహసీల్దారన బి.రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న నగర మేయర్, జిల్లా కలెక్టర్, కార్పొరేటర్లు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వెంకటేశ్వర గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమీషనర్ పీ.ప్రావీణ్య పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఎంతో ఉత్సాహంగా జరిగిన సంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల భరత నాట్యం, కూచిపూడి, జానపాద నృత్యాలు అందరిని అలరించాయి. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు సన్మానంతో బహుమతుల ప్రధానం నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి.పావీణ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిదులు, సిబ్బందితో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### అగ్రిగోల్డ్ బాధితులకు

# ప్రత్యేక నిధులు కేటాయించాలి

### సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి అజయ్



**మహబూబాబాద్, మార్చి14, ప్రభాతవార్త:**

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిచాలని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి బి.అజయ్‌సారథి డిమాండ్ చేశారు. మంగళవారం అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, ఎగ్జిగ్యూటివ్ సభ్యులు నల్లబోలు సునిత, సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అజయ్ మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ సంస్థ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల ప్రజల నుండి సుమారు 7వేల కోట్లుడిపాజిట్ సేకరించి తిరిగి చెల్లించకుండా మోసం చేశారని బాధితులకు డబ్బులు ఇస్తామని హామి ఇచ్చారని తెలంగాణరాష్ట్రంలోని అగ్రిగోల్ సంస్థల ఆస్తులను ప్రభుత్వం స్వాదీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం నల్లబోలు సునిత మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాదీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. కాని నేటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోలేదని సంవత్సరం క్రితం అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం స్వాదీనం చేసుకొని బాధితులకు న్యాయం చేయలేదని హైకోర్టు ఆదేశించినా నేటి వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్ బాధితులు ఐదు లక్షల మంది ఉన్నారని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులు సుమారు 1000కోట్లు ఉంటుందని అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సింది కేవలం 500కోట్లు మాత్రమే అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మానవతాదృక్పథంతో అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాదీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు పుచ్చకాయల రాంబాబు, మైలవరపు లక్ష్మి, కృష్ణయ్య, సుధ, చారి, శ్రీనివాసచారి, అనసూర్య, కస్తూరి, పూర్ణ, నాగరాణి, ఉమ, వెంకటనారాయణ, రజిని, రాధిక,ఎఐఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రావణ్‌కుమార్, హర్షవర్ధన్, ప్రవీణ్,శ్రీను,రమేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న అందుకున్న బండి రమేశ్

### జాతీయ అధ్యక్షుల చేతుల మీదుగా ప్రధానం

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 14:**

వరంగల్ జిల్లా లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ బండి రమేశ్ నేషనల్ సేవారత్న ఆవార్డు 2023 అందుకున్నారు. మార్చి 12న ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 6వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో ముఖ్య అతిధిగా ప్రజా నౌక ప్రజా సారధి గద్దర్ పాల్గొన్నారు. బహుజన సాహిత్య అకాడమి జాతీయ అద్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి యు.సుబ్రమణ్యన్‌లు ఆవార్డు ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా బండి రమేశ్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బిసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెల్లడానికి బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతీ సంవత్సరం ప్రజా ఉధ్యమకారులకు, సంఘ కర్తలకు, కవులకు, కళాకారులకు, రచయితలకు ఈ ఆవార్డులు ప్రధానం చేస్తారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరిల నుండి ఈ కాన్ఫరెన్స్‌కు హాజరు అవుతారని తెలిపారు. ఈ సంవత్సరం కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రమేశ్ నేషనల్ సేవారత్న ఆవార్డు రావడం సంతోషంగా ఉందని ఈ గౌరవానికి కారకులైన బహుజన సాహిత్య అకాడమి నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరి జి.విష్ణువర్ధన్, కమిటి సభ్యులు ఎం.ఎం. గౌతమ్, బాదె వెంకటేశ్వం, ముక్కెర సంపత్ కుమార్, తాటికొండ ఐలయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, గంగాదేవి రమేశ్ ముధిరాజ్ పాల్గొన్నారు.



## చదువుకోడానికి పేదరికం అడ్డు రాకూడదు

ఎంజెపి ఉమ్మడి జిల్లా ఆర్‌సివో రాంరెడ్డి




**కమలాపూర్ ప్రభాతవార్త మార్చి 14:**
చదువుకోడానికి పేదరికం అడ్డు రాకూడదని ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంజెపి ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్‌సివో రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జోతీబాపూలే బిసి సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడకులకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఎంజిపి పాఠశాల విధ్యార్ధులకు అన్ని రకాల వసతులు విలాసవంతంగా భవణాలు ఉంటున్నాయని అన్నారు. టి హబ్బు సంధర్శించే అవకాశం ఒక్క కమలాపూర్ ఎంజిపి విధ్యార్థులకు మాత్రమే దక్కుతుందని అన్నారు. భవిష్యత్తులో వివిధ రంగాలలో రానించే విధ్యార్ధుల అబిరుచులకు అనుగుణంగా పాఠశాలల్లో రాబోతున్నాయని తెలిపారు. వచ్చే సంవత్సరం పదవ తరగతి పలితాల్లో వంద శాతం ఉత్తీర్నత వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని విధ్యార్ధులు అందుకు సహాకరించి కష్టపడి చదుకువోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంజిపి గురుకులాల డిసివో ఎం.సరిత, జయశంకర్ భూపాలపల్లి డిసివోఎం ఎ.వెంకటేశ్వర్లు, ఎంజిపి బాలికల ప్రిన్సిపాల్ జి.ప్రపుల్లాదేవి, ఎంజిపి బాలుర ప్రిన్సిపాల్ ఒ.మల్లయ్య, ఎటిపి విజయ్ కుమార్, వార్డెన్ రవి, రజిత విధ్యార్ధులు తదితరులు పాల్గోన్నారు.

## వినియోగదారుల హక్కుల కరపత్రం విడుదల



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 14:**
ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సంధర్భంగా ఈనెల 15న నిర్వహించే అవగాహన కరపత్రం మండల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మారెపల్లి రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కొనుగోలుకు సంభందించిన రసీధును వినియోగదారుల భద్రపరుచు కోవాలని ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వస్తువులకు ఏదైనా మోసం జరిగితే కౌన్సిల్ ద్వారా తగిన నష్ట పరిహారాన్ని పొందవచ్చని తెలిపారు. సేవలకు సంభందించి ఎలాంటి పొరపాటు జరిగినా కౌన్సిల్ ద్వారా న్యాయం పొందవచ్చని అందుకే ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టం గురించి తెలెసుకోవడం అత్యంత అవసరం అని అన్నారు. నరేంద్ర మోడి పాలనలో వినియోగదారుల చట్టం మరింత అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు సంజీవ్, వినియోగదారుల సమాచార కేంద్రం అద్యక్షులు హనుమాండ్ల విధ్యాసాగర్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాది నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాధ్యత తీసుకోవాలి

జిల్లా క్షయ వ్యాది నివారణ అధికారి హిమబింధు




**కమలాపూర్ ప్రభాతవార్త మార్చి 14:**
క్షయవ్యాది నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకోవాలని జిల్లా క్షయ వ్యాది నివారణ అధికారి హిమబింధు పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ క్షయ నివారణ దినోత్సవం సంధర్బంగా గూడూరు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ పల్లె ధవాఖాన ఆద్వర్యంలో నిర్వహించిన నిక్షయ్ దివాస్ ఆరోగ్య మేళా కార్యక్రమానికి జిల్లా క్షయ నివారణ అధికారి ముఖ్య అతిదిగా పాల్గొని అవగాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్బంగా నిక్షయ్ దివస్ ఆరోగ్య వేళా అవును వనం టిబిని అంతం చేయగలం అనే నినాదంతో మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 2025 వరకు క్షయ వ్యాదిని రిర్మూలన చేయాలని దీనిక సమిష్టి కృషి అవసరం అన్నారు. టిబిని గుర్తించాల్సిన విదానం రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా దగ్గు వచ్చినప్పుడు తేమలో రక్తం పడుట బరువు తగ్గుట చాతిలో నొప్పి ఆకలి మందగించుట బలహీనంగా అలసట అనిపించుట ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు దగ్గరలోని టిబి హాస్పత్రిని సంప్రదించాలని సూచించారు. అనంతరం స్థానిక సర్పంచ్ అంకతి సాంబయ్య మాట్లాడుతూ టిబి పరీక్షలు మందులు ఉచితంగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నిక్షయ్ దివాస్ కార్యక్రమాన్ని ప్రతి నెలా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహంచ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్వప్న, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ విప్లవ్ కుమార్, ల్యాబ్ టెక్నిషియన్స్ కాపర్తి చంద్రమౌళి, ముంద్రాతి ప్రశాంత్, ఎన్జీవోస్ రామకృష్ణా రెడ్డి, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పిల్లలు, ఎఎన్ఎంలు జ్యోతి లావణ్య ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాలొన్నారు.

## గ్రానైట్ కంపెనీల నిర్లక్ష్యంతో రోడ్లపైనే డస్ట్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 14:**
మండల శివార్లల్లో ఉన్న గ్రానైట్ ఫాక్టరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకు రావడంతో నిభందనలకు విరుద్దంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. దాదాపు పాతిక పైనే క్వారీలు ఉండగా గుజరాత్ నుండి మండల కేంద్రంలో ఉన్న అతి తక్కువ ధరలకు భూములను కొనుగోలు చేసి పెద్ద పెద్ద గ్రానైట్ కంపెనీలు పెట్టి వ్యాపారాలు చేస్తు రైతులను మోసం చేస్తున్నారు. గ్రానైట్ లారీలు లోడుతో వచ్చిపోయే క్రమంలో జాతీయ రహదారులతో పాటు గ్రామాల్లోని రహదారులు నాశనం అవుతున్నాయి. రోడ్లపై ప్రయానించే పాదచారులకు, వాహనదారులకు ధుమ్ము ధూళితో వ్యవసాయ పంట పొలాల్లో పండించే పంట నాశనం అవుతుంది. రోడ్లపై వచ్చే ధుమ్ము ధూళితో వాతావరణం కలుషితం అవుతుందని డస్ట్ కళ్లల్లో పడడంతో ప్రజలకు ఇంబందులు కలుగుతున్నాయని గ్రామస్థులు ప్రయానీకులు ఆరోపిస్తున్నారు. వెంటనే సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు చోరవ తీసుకుని పరిష్కార మార్గం చూడాలని గ్రానైట్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## జనచైతన్య బస్సు యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 14:**
మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో ఈనెల 17నుండి 29 వరకు జరగబోయే జనచైతన్య బస్సు యాత్ర వాల్ పోస్టర్ సిపిఎం మండల పార్టీ కమిటి సభ్యులు పుల్ల అశోక్ గబ్బెట సతీష్ ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం ముఖ్య అతిదిగా మండల కార్యదర్శి గుమ్మరాజుల రాములు పాల్గోని మాట్లాడుతూ బిజెపి అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 17నుండి 29 వరకు జరగబోయే జనచైతన్య బస్సు యాత్రకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. మోడీ అమిత్‌షా నేత్రుత్వంలో కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతున్నారని దీనితో ప్రజలపై అదిక భారం పడుతుందని అరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్ పెట్రోల్ ధరలు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపోరాట కమిటి సభ్యులు కరుణ ధర్మారెడ్డి, అజిమ మౌనిక, సమ్మక్క. అనిఫా, వెంకన్న, రాజు, కుమార స్వామి, శివ, రమ, మొగిళి, శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

## డివిజన్ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 14:**
గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ పరిధిలోని డివిజన్ లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ మంగళవారం డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు అద్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పడూ అండగా ఉంటుందని నిరాశ్రేయులకు ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిది ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీ బాబు. డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్, ఉఫాధ్యక్షులు రాయకుంటి సుధాకర్, ఎస్సీసెల్ అధ్యక్షుడు నమిండ్ల రవిందర్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు పోగుల రమేశ్, యూత్ నాయకులు నమిండ్ల అరుణ్, జక్కుల రాహుల్, మహిళలు ఉల్లస, స్వర్ణలత, సరోజన, రాజమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 14:**
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన ముస్కు దేవేంధర్ సోధరుడు రిషిప్షన్ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆరూరి రమేశ్, హసన్ పర్తి సబ్ ఇన్స్‌పెక్టర్ నరేందర్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కెటిఆర్ సమావేశానికి ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొనాలి

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 14:**
హుస్నాబాద్ నియోజకవర్గంలో ఈనెల 20న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు కెటిఆర్ మహాసభకు గులాబి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా మంగళవారం మండల కేంద్రం ముల్కనూర్ గ్రామంలోని సమావేశ మందిరంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మారపాటి మహెంధర్ రెడ్డి, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం అద్వర్యంలో నమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు, జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్‌బాబులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో కెసిఆర్ పాలనలో ప్రజా సంక్షేమానికి అనేక పధకాలు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన ఘనత దేశంలో రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలిపిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. కెటిఆర్ సమావేశానికి నియోకవర్గ ప్రజలు అభమానులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిప జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, సర్పంచులు ఎంపిటిసిలు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల పాలిట శాపంగా మారిన కన్నతండ్రి..!

**- కుటుంబ సభ్యులకు తెలియకుండా ఆస్తినంత స్వాహా - భూ బాధితులను బెదిరిస్తున్న పోలీసులు..? - మేమెలా బతకాలి అంటున్న బాదితులు - తమకు న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు**



రఘునాథపల్లి, మార్చి14 ప్రభాతవార్త :
కన్న తండ్రి కుటుంబ సభ్యుల పాలిట శాపంగా మారి ఉన్న ఆస్తినంత కుటుంబ సభ్యులకు తెలియకుండా స్వాహా చేసింది కాకుండా తిరిగి మళ్లీ అమ్మిన వారితో కలిసి కుటుంబ సభ్యులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని, పోలీసులతో కలిసి భూమిని వదిలిపెట్టాలంటూ బెదిరిస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్న సంఘటన మండలంలోని కంచనపల్లి గ్రామంలో జరిగింది. బాధితులు బస్సారీ మోహన్, అతని తల్లి ఋషింద్ర భాయి, అక్క స్నేహ మంగళవారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కంచనపల్లి గ్రామంలో తన తాత బుస్సారి మల్లాజీ నుంచి వచ్చిన 18ఎకరాలు భూమిలో తన తండ్రి బస్సారీ లక్ష్మణ్ జీ వారి సోదరికి నాలుగు ఎకరాలు వరకట్నం కింద ఇచ్చారని తెలిపారు. ఐతే కొన్ని సంవత్సరాల నుంచి తనతండ్రి కుటుంబ బాధ్యతలు విస్మరించి వేరుగా ఉంటున్నాడని తెలిపారు. ఈ క్రమంలో మిగిలిన సుమారు 11ఎకరాల వరకు భూమిని క్రమక్రమంగా కుటుంబ సభ్యులకు తెలియకుండా అమ్మేసినట్లు వారు తెలిపారు. ఈక్రమంలో చివరకు మిగిలిన సర్వే నంబర్ 988/బి/అ/1లో ఉన్న 1ఎకరం 37గుంటలు, అదేవిధంగా 988/బి/1/2లో ఉన్న 0.3300గుంటల మొత్తం 3.ఎకరాల 32గుంటల భూమి విషయంలో గతంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా తన తల్లిపేరిట 1ఎకరం, తన అక్కపేరిట 1ఎకరం, తన పేరిట 1ఎకరం 32గుంటల భూమిని తన తండ్రి ఇస్తున్నట్లు పెద్దమనుషుల ముందు ఒప్పుకోవడంతోపాటు అప్పట్లో రెవెన్యూ కార్యాలయంలో పేర్లుకూడా నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఐతే తనతండ్రి మళ్లీ కొన్నాళ్లకు రెవెన్యూ అధికారులతో మాట్లాడి పేర్లు మార్పులు చేసినట్లు వారు తెలిపారు. ఈక్రమంలో 2018లో తన తండ్రి లక్ష్మణ్ తమకు కేటాయించిన భూమిని తమకు తెలియకుండా కంచనపల్లి గ్రామానికి చెందిన హేండిగే ప్రదీప్‌కు 1ఎకరం 09గుంటలు అమ్మినట్లు సమాచారం తమకు తెలియడంతో అప్పటినుంచి తాము వారిని అడ్డుకోవడంతో తన తండ్రి తమ భూమిని కొన్న ప్రనదీప్‌తో కలిసి పలుమార్లు తమపై దౌర్జన్యం చేసి తన తల్లిని, అక్కను తనను భూమివైపు రాకుండా భయభ్రాంతులకు గురిచేసినట్లు వారు వాపోయారు. గత ఆరేళ్లుగా తమ భూమి విషయమై పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగినా కొన్నవారు వారి పలుకుబడి ఉపయోగించి తమకు న్యాయం జరగకుండా చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం ఉదయం పోలీసులు తమ ఇంటికి వచ్చి మీపై కేసు నమోదు అయినట్లు చెప్ప పోలీస్‌వాహనంలో తమనుస్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి భూమిని కొన్నవారికే వదిలిపెట్టాలంటూ పోలీసులు తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. దీంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక చివరకు మీడియాను ఆశ్రయించినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా పోలీస్, రెవెన్యూ అధికారులు స్పందించి తమ భూమి తమకు దక్కేలా న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే రాజయ్యను బర్తరఫ్ చేయాలి

**- ఎమ్మెల్యే నియోజకవర్గానికి పట్టిన చీడపురుగు**
**- పీసీసీ మాజీ ర్రాష్ట కార్యదర్శి చేపూరి వినోద్**



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి14 ప్రభాతవార్త :
సర్పంచ్ నవ్యను లైంగిక వేధింపులకు గురిచేసిన ఎమ్మెల్యే రాజయ్యను బర్తరఫ్ చేయాలని పీసీసీ మాజీ కార్యదర్శి చేపూరి వినోద్ డిమాండ్ చేశారు. మంగళ వారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం లోని చాగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్ మాట్లాడారు. ధర్మసాగర్ మండలం జానకిపురం సర్పంచ్ కుర్చపల్లి నవ్య ప్రవీణ్‌లు స్థానిక ఎమ్మెల్యేపై చేసిన ఆరోప ణలు ఒకటైతే ఎమ్మెల్యే ఇచ్చిన సమాధానం 25లక్షలని విమర్శిం చారు. ఎమ్మెల్యే ఒక మహిళ సర్పంచ్‌ను లైంగికంగా వేధిస్తూ ఆమెను షాపింగ్‌కు రా గోల్డ్ కొనిపిస్తా అని వేధించిన ఎమ్మెల్యే చివరకు 25లక్షలు గ్రామాభివృద్ధికి ఇచ్చినా అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాజయ్య చర్యలను కాంగ్రెస్‌పార్టీ తరుపున ఖండిస్తున్నా మని ఆయ నకు శిక్షపడాల్సిందేనని ఎమ్మెల్యేను బీఆర్ఎస్‌పార్టీ నుంచి బహిష్క రించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా ఎమ్మెల్యేను తిరగనీయవద్దని పదవి విషయంలో తాము ప్రోటో కాల్ ప్రకారం ఆయనను గౌరవి స్తాము కానీ ఆయన వ్యక్తిత్వాన్ని బట్టి వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో రాజయ్యను ఇంటికి సాగనంపాలని వినోద్ నియోజకవర్గ ప్రజలను కోరారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం ఆదేశిస్తే అభ్యర్థిగా బరిలో దిగి మహిళలకోసం నిరుద్యో గుల కోసం కృషిచేస్తానన్నారు. అదే విధంగా నియోజకవర్గానికి పట్టిన ఎమ్మెల్యే లాంటి చీడపురు గును అంతం చేయడానికి తాను ముందుకొస్తున్నానని తెలిపారు. సమావేశంలో జిల్లాసీనియర్ నాయకులు కుందూరు వెంకటరెడినడ, బాస్కుల ఎల్లయ్య, రామ స్వామి, కిషన్‌రెడ్డి, మహిళ గ్రామ అధ్యక్షురాలు స్వరూప, కనకం ఉపేంద్ర, బాస్కుల ఎలిశా, సుజా త, కొమురయ్య, నీల లక్ష్మీనారా యణ, రామస్వామి పాల్గొన్నారు.

# నూతన శకానికి శంఖం పూరించిన పవన్‌కళ్యాణ్

**- పార్టీ ర్రాష్ట నాయకులు గాదె పృథ్వి**



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి14 ప్రభాతవార్త :
దేశ రాజకీయాల్లో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ నూతన శకానికి శంఖం పూరించారని పార్టీ రాష్ట్ర నాయకులు గాదె పృథ్వి అన్నారు. జనసేన పార్టీ పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గకేంద్రం లోని మోడల్ కాలనీలోని పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం పార్టీ శ్రేణులతోకలిసి పార్టీజెండా ఎగురవేశారు. అనంతరం జనసైనికులు డివిజన కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా పృథ్వి విలేకరులతో మాట్లాడుతూ జీరో బడ్జెట్ పాలిటిక్స్ అనే నినాదంతో సామాన్య యువతకు పెద్దపీట వేస్తూ కొత్తతరానికి భీజం వేస్తున్న ఘనత అధినేత పవన్‌కళ్యాణ్‌కు దక్కుతు ందన్నారు. దేశ సమగ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల యువతను బాధ్యతాయు తంగా మార్చారని పేర్కొ న్నారు. ఒక్కడిగా మొదలై నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల యువతను ఆయన ఏకం చేశారన్నారు. యువత రాజకీ యాల్లో ప్రత్యక్షంగా పాల్గొనాలని, పార్టీ పెట్టి పదేళ్లలోనే తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని తెలిపారు. సొంత డబ్బులతో కౌలు రైతుల కుటుంబాలకు సాయం చేసి వారికి అండగా నిలిచారన్నారు. తెలంగాణ యువతపట్ల అధినేత పవన్‌కల్యాణ్ మక్కువ చూపిస్తారని తెలిపారు. మారుమూల ప్రాంతంలో పుట్టిన తనను రాష్ట్రస్థాయిలో గుర్తించి పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీకి అవకాశం కల్పిం చారని పృథ్వి అన్నారు. రాబోయే ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో పార్టీ పోటీ చేస్తుందన్నారు. నియోజకవర్గ మార్పు జనసేనతోనే సాధ్య మన్నారు. ప్రజాసమస్యలకై పోరాడుతు అధినేత ఆశయ సాధనకై సైనికుడిలా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో జనసైనికులు మహ్మద్ రజాక్, మునిగాల పవన్, విజయ్, ప్రశాంత్, అక్కినపల్లి సాయి, వినయ్, బన్నీ, చెట్టేరాజేష్, పవన్, కట్టరాజు, వినోద్, విశాల్,ఆసిఫ్, నితిష్, ముకేశ్ పాల్గొన్నారు.

జనగామ వార్త

# కంటివెలుగు క్యాంప్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



జనగామ టౌన్, మార్చి14 ప్రభాతవార్త :
కంటివెలుగు పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని 16వ వార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు క్యాంపును మంగళవారం మున్సిపల్ కమిషనర్ రజిత తో కలిసి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కంటివెలుగు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతుందని, పట్టణ పరిధిలో కంటి వెలుగు పరీక్షలకు హాజరుకాని వారిని గుర్తించి వారికి సమాచారం అందించాలని, అలాగే కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకునేలా వైద్యసిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం శిబిరంలో పాల్గొన్న వారితో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యసేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా క్యాంపులకు హాజరయ్యే ప్రజలకోసం ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్లు, కుర్చీలు, తాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు.

# ఆలేటి ఎల్లవ్వతల్లి గుడికి హుండీ బహుకరణ



పాలకుర్తి, మార్చి14 ప్రభాతవార్త :
మండలంలోని బమ్మెర గ్రామ శివారులోని ఆలేటి ఎల్లవ్వ గుడికి హుండీ బహుకరణ చేశారు. మంగళ వారం మండలంలోని బమ్మెర గ్రామ శివారులో ఉన్న ఆలేటి ఎల్లవ్వ ఆలయంలో బమ్మెర గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం అల్లుడు హైద రాబాద్ వాస్తవ్యులు బోడ సతీష కుమార్ రూ.11వేల విలువ చేసే హుండీని బహుకరించారు. ఈసందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే ఆలేటి ఎల్లవ్వ ఆలయంలో హుండీ లేకపోవడంతో తనవంతు సహాయంగా హుండీని బహుకరించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జలగం నాగభూషణం, వార్డుసభ్యులు కుంట శ్రీనివాస్, బానోతు రమేష్‌నాయక్, మాదరాజు, యాకయ్య, గుండె రవి, పందిబోయిన మల్లయ్య పాల్గొన్నారు.

# పట్టణంలో హాత్ సేహాత్ జోడో యాత్ర

జనగామ టౌన్, మార్చి14 ప్రభాతవార్త :
జనగామ జిల్లాకేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 23వ వార్డులో హాత్ సే హాత్ జోడో యాత్రను మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి రాహుల్‌గాంధీ పాదయాత్ర సందేశ కరపత్రాలను అందచేశారు. అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు ఉడత రవియాదవ్, పట్టణ నాయకులు జయ మల్లేశ్, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగురవి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.మజీద్, మహేశ్వరం శ్రీనివాస్, మైనార్టీసెల్ నాయకులు జఫర్ షరీఫ్ నోముల రాజు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కొడకండ్ల, మార్చి14 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానో పాధ్యాయులు దోర్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలుబోధించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ధరావత్ జ్యోతి రవీంద్ర నాయక్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకన్న, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో స్వయం పరిపాలనలో డీఈవోగా అజార్, ఎంఈవోగా అమ్జద్, హెచ్ఎంగా సాహితి, పీఈటీగా రామ్‌చరణ్ వ్యవహరించారు. అనంతరం జనగామ డీఈవో కె.రాము పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోజరుగుతున్న కార్యక్రమంలో తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాగా, డీఈవో జన్మదినం సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల



సమక్షంలో ఆయన పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ కేజియా రాణి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ అందె యాకయ్య, ఉపాధ్యాయులు కుసుమ రాజు, గడ్డం కవిత, కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు, జ్ఞానానందం బాలాజీ అనిల్ పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



ఏటూర్‌నాగారం, మార్చి 14, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బీజేపీ నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టిఎస్ పిఎస్‌సి ప్రశ్నా పత్రాల లీకేజీకి నిరసనగా బీజేపీ పిలుపు మేరకు ములుగుజిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి సిద్ధమవుతున్న బీజేపీ నాయకులను పోలీసులు ఉదయం 5. గంటలకే ఇళ్లలోకి వచ్చి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది తెలంగాణ నిరుద్యోగ యువకులు, విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న ఉద్యోగాలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను లీక్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో ఖాళీగా ఉద్యోగాలను గుర్తించి భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడంలో ఘోరంగా విఫలమైన టీఎస్ పీఎస్‌సి ఇచ్చిన నోటిఫికేషన్ల సైతం తప్పుడు ప్రశ్నలు నియమ, నిబంధనలను తప్పుల తడకగా మార్చి గ్రామీణ పేద విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురి చేసిందన్నారు. పత్రా పత్రాలను భద్రపరచడంలో అలసత్వం ప్రదర్శించిందన్నారు. ప్రశ్నా పత్రాలను లీక్ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. టిఎస్ పీఎస్‌సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, ప్రశ్నా పత్రాల లీకేజీలో నిర్లక్ష్యం వహించిన అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళితమోర్చా జిల్లా అధ్యక్షులు కావిరి అర్జున్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మహాలక్ష్మీ, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సత్యం, యువ మోర్చ మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి, సోదరి సమ్మయ్య, వలక గంగ, కొప్పుల నవీన్, ఓబీసీ మండల అధ్యక్షులు చిటమట శ్రీను, శక్తి కేంద్రాల ఇంచార్జి వావిలాల జనార్ధన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి జిల్లా ఇంచార్జీ బొట్ల కార్తీక్

ములుగు, మార్చి 14, ప్రభాతవార్త : ప్రశ్నా పత్రాల లీకేజీకి కారణమైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని సస్పెండ్ చేసి వెంటనే జైల్లో పెట్టాలని బిఎస్‌పి ములుగు జిల్లా ఇంచార్జీ బొట్ల కార్తీక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ప్రాణ త్యాగం చేశారని, నిరుద్యోగ యువత మా కొలువులు మాకు కావాలని ఎంతో కష్టపడి చదువుతున్న క్రమంలో పరీక్షా పేపర్లు లీకేజ్ కావడం దారుణమని అన్నారు. అదే విధంగా గ్రూప్ 1, ఎస్సై మరియు ఇతర పోటీ పరీక్షలపై పూర్తి విచారణ జరిపి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. ఈ పేపర్ లీకేజీలో నిరుద్యోగ యువకులను ఇబ్బంది పెట్టిన రాజకీయ నాయకులు అమరవీరులు స్థూపం వద్ద ముక్కు నేలకు రాకాలని కార్తీక్ అన్నారు. ఈ సమావేశంలో ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ పసులాది ముఖేష్, జిల్లా కోశాధికారి సురేష్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కోగిల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు**

ఏటూర్‌నాగారం, మార్చి 14, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం 9. గంటల నుంచి 12 గంటలకు పరీక్షలు నిర్వహిస్తారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించబోమని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీందో విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి వుంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 362 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో జనరల్ విద్యార్థులు 298 మంది, ఒకేషనల్ విద్యార్థులు 64 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరిండెంట్‌గా పి. పవన్ రాజు మరియు డిపార్ట్‌మెంటల్ అధికారిగా చరణ్‌లను నియమించారు. స్థానిక గురుకుల కళాశాలలో 220 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వసుంధర తెలిపారు.

పాలకుర్తి వార్త

## ఉన్నతపాఠశాలకు వాటర్ ప్యూరీఫైడ్ అందచేత

పాలకుర్తి, మార్చి14 ప్రభాతవార్త : మండలంలోని విస్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎస్ఎంసీ చైర్మన్ సుమలత సంపత్‌లు తన సోదరుడు కీ.శే.రవికుమార్ జ్ఞాపకార్థం ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలలకు చెరొకటి రూ.10వేల విలువైన వాటర్ ప్యూరీఫయర్లను మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ యాకయ్య, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.రాఘవరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



పాలకుర్తి, మార్చి14 ప్రభాతవార్త : మండలంలోని విస్నూర్ ఉన్నత పాఠశాలలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని 23మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, స్కేలు, రెండుపెన్నులు, పెన్సిల్స్‌ను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎ.వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ నకీర్త యాకయ్య, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, ఉపసర్పంచ్ నలిని, సోమేశ్వర్‌రావు, నోడల్ అధికారి ఎన్.యాకయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.రాఘవరావు, మహాత్మా ఎలిఫెంట్ హ్యాండ్స్ సభ్యులు వివిధ పాఠశాలల సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుబంధు అధ్యక్షున్ని పరామర్శించిన బీఆర్ఎస్‌నాయకులు



కొడకండ్ల, మార్చి14 ప్రభాతవార్త : మండలంలోని మొండ్రాయి గ్రామానికిచెందిన మండల రైతుబంధు అధ్యక్షులు దికొండ వెంకటేశ్వర్‌రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారినివాసంలో ఆయనను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మాజీ జీసీసీ చైర్మన్ అభిమాన్ గాంధీనాయక్ పరామర్శించారు. ఈసందర్భంగా వారు ఆయనకు మానసిక ధైర్యం కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములునాయక్, కె.కృష్ణమూర్తి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, జి.వెంకన్న, ప్రవీణ్, డి.రాము పాల్గొన్నారు.

# జీవో 59 కింద అర్హత కలిగిన వారందరికి పట్టాల పంపిణీ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జీవో నెంబర్ 59 కింద చెల్లింపులు పూర్తి చేసిన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా ప్రకటించారు. మంగళవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధ్యక్షతన జరిగిన జడ్పీ సమావేశంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కాగా కలెక్టర్ భవేవ్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జడ్పీ సీఈఓ రఘువరన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జీవో నెంబర్ 59 ప్రకారం చెల్లింపుల చేసిన 8 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయటం జరిగిందని అన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా ప్రభుత్వ భూములు, అర్బన్ సీలింగ్ పరిధిలోని భూములకు ఇండ్లు నిర్మించుకున్న సామాన్యులకు క్రమబద్ధీకరణ చేసేందుకు ప్రభుత్వం జీవో




నెంబర్ 59 అమలు చేసిందని అన్నారు. 125 గజాల లోపు భూమిలో ఇండ్లు నిర్మించుకున్న పేదలకు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తుందని, 125 నుండి 250 వరకు రిజిస్ట్రేషన్ విలువలో 50 శాతం, 250 నుండి 500 గజాల లోపు వారికి 100 శాతం రుసుమును చెల్లిస్తే క్రమబద్ధీకరణ చేయటం జరుగుతుందని వెల్లడించారు. పేదల పక్షపాతి సీఎం కేసిఆర్ ఇటీవల క్యాబినెట్ సమావేశం తీసుకున్న నిర్ణయం మేరకు జీవో నెంబర్ 58, 59 కింద కటాఫ్ తేది పెంచుతూ మరోసారి ధరఖాస్తులు స్వీకరించాలని, దీని ప్రకారం త్వరలో తేదీలు నిర్ణయించి ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని, అనంతరం పట్టాలు పంపిణీ చేస్తామన్నామని ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటించారు.

# బ్రిటీష్ వేల్స్ ఆఫ్ యూనివర్శిటీస్‌తో కేయూ అవగాహన ఒప్పందం

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 14 ప్రభాతవార్త :* గ్లోబల్ వేల్స్- తెలంగాణ భాగస్వామ్య ప్రాజెక్టులో భాగంగా ప్రతిష్టాత్మక బ్రిటీష్ వేల్స్ గ్రూప్ ఆఫ్ యూనివర్శిటీస్‌లోని అబెర్స్వేత్ యూనివర్శిటీతో కాకతీయ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగంలో హెల్త్ వెల్ బీయింగ్ అండ్ ఇంక్లుసన్ రంగంలో అవగాహన ఒప్పందానికి అంగీకారం లభించిందని కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అంతర్జాతీయ విశ్వవిద్యాలయంతో కాకతీయ యూనివర్శిటీ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఇదే మొదటిసారి అని, ఇందుకు బయోటెక్నాలజీ అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్యలు ఆచార్య ఎ.సదానందం, ఆచార్య రామస్వామి బృందాన్ని అభినందిస్తున్నట్లు వైస్‌ఛాన్సలర్ తాటికొండ రమేష్ తెలిపారు. అదేవిధగా బ్రిటీష్ వేల్స్ గ్రూప్ ఆఫ్ యూనివర్శిటీస్‌లోని ట్రినిటి సెయింట్ డేవిడ్ యూనివర్శిటి కూడా సోషియాలజీ, సోషల్ వర్క్, ఆంత్రోపాలజీ విభాగం, కాకతీయ యూనివర్శిటీ మధ్య




తెలంగాణలోని మారుమూల గిరిజన జాతుల సంస్కృతి, వారసత్వానికి సంబంధించిన మరొక అవగాహన ఒప్పందానికి అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా మొదటిదశలో తెలంగాణలో సంయుక్త కార్యశాలలు, రెండవ దేశాల్లో బ్రిటన్‌దేశంలోని బ్రిటీష్ వేల్స్ గ్రూప్ ఆఫ్ యూనివర్శిటీస్ లో కాన్ఫరెన్స్‌లు, మూడవ దశలో అవగాహన ఒప్పందాలు, పరిశోధనలు చేపడుతామని వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచర్యా టి.శ్రీనివాసరావు నేడు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మార్చి 17వ తేదీ మధ్యాహ్నం 12గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్ చేంజింగ్ సేనారియో ఆఫ్ ఫెడరలిజం అనే అంశంపై తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్‌కుమార్, సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఉపన్యాస కార్యక్రమంలో ప్రసంగిస్తారని, జూన్ నెలలో ఇండియన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అసోసియేషన్, కాకతీయ విశ్వవిద్యాయల దూర విద్య కేంద్రం సంయుక్తంగా కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నట్లు 2023వ సంవత్సరంలో ప్రతిష్టాత్మక ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశంలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నెలలో మరొక సమావేశం నిర్వహించి పత్రిక ముఖంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వెల్లడిస్తామని వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ తెలిపారు.

# రైలు మార్గం ద్వారా వినియోగదారులకు బొగ్గు రవాణా

**-పరిశీలించిన సింగరేణి డైరెక్టర్ శ్రీనివాస్**

*కోల్‌బెల్ట్, మార్చి14, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా గనులలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును వినియోగదారులకు రైల్వే మార్గంలో రవాణ చేయటం కోసం సింగరేణి అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. మంగళవారం సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికే శ్రీనివాస్, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావులు ఉప్పల్ రైల్వే పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా గనులలో ఉత్పత్తి అవుతున్న బొగ్గులో 3 వేలు వినియోగదారులకు రైలు మార్గంలో అందించటం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భూపాలపల్లి నుండి ఉప్పల్ వరకు లారీల ద్వారా రవాణ చేసిన అనంతరం రేకుల సహాయంతో వినియోగదారులకు చేరుతుందని అన్నారు. భూపాలపల్లి ఏరియలో ఇప్పటి వరకు 9 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుండగా



కేటిపిపితో పాటు ఇతర పరిశ్రమలకు బొగ్గు రవాణ చేయటం జరుగుతుందని, రానున్న రోజులలో 3 నుండి 5 వేల వరకు బొగ్గును విద్యుత్ వినియోగదారులకు అందజేయటం కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. సంస్థ చైర్మన్ ఎన్ శ్రీధర్ ఆదేశాల మేరకు కోల్ మూమ్‌మెంట్, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైల్వే అధికారులతో చర్చించి ఉప్పల్ స్టేషన్ నుండి బొగ్గును వ్యాగన్‌లలో రవాణ చేయటం జరుగుతున్నారు. అనంతరం డైరెక్టర్ శ్రీనివాస్ భూపాలపల్లి ఏరియా అధికారులతో సమీక్ష నిర్వహించగా డిప్యూటి జనరల్ మేనేజర్ కవీంద్ర, ఏరియా సర్వే అధికారి రాజగోపాల్, డీజీఎం సివిల్ సత్యనారాయణ, డిజిఎం రామక్రిష్ణరెడ్డి, సెక్యూరిటి ఆఫీసర్ షరీఫ్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఆలయ కమిటీ డైరెక్టర్‌లకు సన్మానం

*భూపాలపల్లి రూరల్, మార్చి14, ప్రభాతవార్త*



శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ కమిటీ డైరెక్టర్‌లుగా జయశంకర్ భూపాలపల్లి పట్టణంకు చెందిన ఇద్దరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. భూపాలపల్లి పట్టణంకు చెందిన సిరుప రాజయ్య, ప్రశాంత్‌రెడ్డిలను భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు ఇద్దరికి ఆలయ కమిటీలో స్ధానం కల్పించారు. ఈసందర్భంగా డైరెక్టర్‌గా నియమించబడిన సిరుప రాజయ్య, ప్రశాంత్‌రెడ్డిలను భారత జాగృతి జిల్లా అద్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు హాజరై అభినందనలు తెలిపారు.

## క్రిష్ణకాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలి

*భూపాలపల్లి రూరల్, మార్చి14, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని క్రిష్ణకాలనీలో త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి ఆద్వర్యంలో మహిళలు మంగళవారం కమీషనర్ అవినాష్‌కు వినతి పత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా ఎరుకల గణపతి మాట్లాడుతూ ఇంటింటికి నల్లాలు తిప్పితే నీళ్లే అని చెప్పి అధికారంలోకి వచ్చి ఏండ్లు గడుస్తున్నా తాగునీటి కోసం మహిళలు బిందెలు పట్టుకొని రోడ్డుమీద నిల్చునే పరిస్ధితి నెలకొందన్నారు. ఎన్నో మార్లు సింగరేణి, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికి ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి క్రిష్ణకాలనీకి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యను పరిష్కరించని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేస్తామని గణపతి ప్రకటించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

*భూపాలపల్లి రూరల్, మార్చి14, ప్రభాతవార్త*



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్దూ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మున్సిపాలిటి పరిధిలో మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పూజారి అవినాష్, ఇంజనీర్ రోజా, మెప్మా డీఎంసీ రాజేశ్వరి, సీఓ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కూడా చైర్మన్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



వరంగల్ కలెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య ని మర్యాద పూర్వకంగా కలిసిన కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్.కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రోజున ప్రత్యేకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రపంచ మేధావి కారల్‌మార్క్స్

మరిపెడ,మార్చి14,(ప్రభాతవార్త):



ప్రపంచ మానవాళిని సమసమాజంవైపు నడిపించిన గొప్ప వైతాళికుడు కారల్‌మార్క్స్ అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అబ్దుల్ రషీద్ అధ్యక్షతన కారల్‌మార్క్స్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాత్విక శాస్త్రీయ సిద్ధాంతంతో ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని చూపిన మహానుభావుడు కారల్‌మార్క్స్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొగుల శ్రీనివాస్‌గౌడ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీచేసిన తహశీల్దార్



కురవి,మార్చి14,(ప్రభాతవార్త):
నేటి నుండి జరుగబోయే ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాన్ని తహశీల్దారు ఇమ్మానుయేల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కురవి తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షా గదుల్లో ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్‌లు, సిట్టింగ్ అరెంజ్‌మెంట్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు. ధైర్యంగా పరీక్షలు వ్రాసి పైస్థాయికి వెళ్లి కుటుంబానికి, కళాశాలకి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా బోర్డు నిబంధనలు పాటిస్తూ ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధమైనందుకు సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు 8గంటలకల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, అధ్యాపకులు శ్రీపాద కవిత, సుజాత,అనిత, అజయ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు వైద్యపరీక్షలు

కురవి,మార్చి14,(ప్రభాతవార్త):



మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డిసిఎన్ శర్మ తెలిపారు. స్థానిక పిహెచ్‌సి వైద్యులు విరాజిత, సుమతి, వైద్యసిబ్బంది పాల్గొని 350మంది విద్యార్థినులకు హిమోగ్లోబిన్, బిపి, ఎస్‌ఆర్‌బిఎస్, ఎత్తు, బరువు తదితర పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యువో పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, పిడి అనిల్, సిహెచ్ రవి, మంగిలాల్, రాము, ధర్మా, గోవర్ధన్, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాతపోచారాన్ని గ్రామ పంచాయతీగా ప్రకటించాలి

గార్ల, మార్చి14 (ప్రభాతవార్త):
మండల పరిధి పాతపోచారం గ్రామాన్ని గ్రామపంచాయితీగా ప్రకటించి గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని పాతపోచారం గ్రామస్తులు కోరారు. మంగళవారం గ్రామస్తులు గ్రామాన్ని గ్రామపంచాయితీగా ప్రకటించాలని కోరుతు ఎంపిడిఓ, తహశీల్దార్, కార్యాలయాల్లో, ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్‌కు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజుయాదవ్ గ్రామస్తులతో కలిసి మాట్లాడుతు గ్రామంలో ఎక్కువ శాతం యాదవులు, మిగితా గ్రామస్తులు గత40యేండ్ల నుండి రేషన్ బియ్యం కోసం 2కి.మీల దూరంలో ఉన్న కోట్యానాయక్ తండా గ్రామానికి రావాల్సి ఉంటుందని, వృద్ధాప్యపింఛన్, వికలాంగుల, ఒంటరి మహిళల, వితంతు పింఛన్ల కోసం కొత్తపోచారంకు రావాల్సి వస్తుందని, వృద్ధులు ప్రతినెల పింఛన్ కోసం నడిచి వెళ్ళడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులపరంగా గ్రామస్తులు సహకరిస్తున్నారని, కాని అంతర్గతంగా గ్రామం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. గతంలో పాతపోచారం పంచాయితీగా ఉండేదని ముఖ్యమంత్రి కెసిఆర్, ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ ప్రత్యేక దృష్టి సారించి గ్రామపంచాయితీగా ప్రకటించేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బయ్యా సురేష్, జక్కు పుల్లరావు, అద్దంకి శ్రీను, బండి హరీష్, రేకం మహేష్, భట్టు రమేష్, బాలకృష్ణ, నరేష్, పాష, పవన్, సాయి, తదితరులున్నారు.

## ప్రజా జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలి



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి14,(ప్రభాతవార్త):
ప్రజాస్వామ్య పరిరక్షణకై తలపెట్టిన ప్రజా జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు జీ.నాగయ్య అన్నారు. మంగళవారం మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు మతోన్మాద బీజేపీని ప్రతిఘటించాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గత తొమ్మిది సంవత్సరాలుగా దేశసంపదను కార్పోరేట్ సంస్థలకు, ఆదానికి దొచిపెడుతుందని దుయ్యబట్టారు. దేశసంపద రక్షణ కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మతోన్మాద శక్తులను కట్టడి చేయడం ఎన్నికలలో బీజేపీని ఓడించడమే ధ్యేయంగా ప్రజలను చైతన్యం చేయడం కోసం సీపీఎం తలపెట్టిన జన చైతన్యయాత్ర ఈ నెల 17న వరంగల్‌లో ప్రారంభమవుతుందని ఈ సభకు అఖిలభారత కార్యదర్శి సీతారం ఏచూరి హాజరవనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి సిపిఎం నిరంతరం పోరాడుతుందని అన్నారు. గత పదిరోజులుగా మానుకోట పట్టణంలో నీళ్ల రావడంలేదని, మిషన్ భగీరథ పథకం ఎక్కడ వేసి గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. బీజేపీ పాలన దేశానికి, ప్రజలకు ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సాదుల శ్రీనివాస్, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మహబూబాబాద్,మార్చి14,(ప్రభాతవార్త):
జిల్లాలోని ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తులో ఏ వృత్తిలోకి వెళ్లాలన్నా ఉపాధ్యాయుల వద్ద నేర్చుకోవాల్సినదే అని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైందని, ఉన్నతమైనదని తెలిపారు. విద్యార్థులు ఎంఈఓగా ఎన్.అంకితకుమార్, హెచ్ఎంగా ఎస్‌కె రియా నిర్వహించారు. అనంతరం ప్రతిభకనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, పద్మ, సత్యనారాయణరెడ్డి, కృష్ణవేణి, వీణ, నీఖతున్నీసభేగం తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



కురవి,మార్చి14,(ప్రభాతవార్త):
మండలంలోని చింతపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగుసమితి ఆఫ్ నెబ్రాస్కా వారి సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి ద్వారా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ లచ్చిరాం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. సొసైటి అధ్యక్షుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహకారాన్ని అందించడమే తమ లక్ష్యం అన్నారు. పదవ తరగతిలో మంచి ఫలితాలు సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవసభ్యులు మేకల కృష్ణయ్య, జి.సూర్యకిరణ్, ఉపాధ్యాయులు సలీం, కమల్‌కిషోర్, రాధిక, లలిత, పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ముగిసిన మహిళల దినోత్సవ వేడుకలు



డోర్నకల్,మార్చి14,(ప్రభాతవార్త):
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గత వారం రోజులుగా వివిధ ప్రాంతాలలో అధికారులు, స్వచ్ఛందసేవాసంస్థలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మున్సిపల్‌కేంద్రంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ ముగింపును పురస్కరించుకొని మహిళలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్‌చైర్మన్ కోటిలింగం, కమీషనర్ శ్రీనివాస్‌రావు, కౌన్సిలర్లు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామపార్టీ అధ్యక్షునిగా రమేష్‌నాయక్



కురవి,మార్చి14,(ప్రభాతవార్త):
మండలంలోని తాట్యతండా గ్రామ కాంగ్రెస్‌పార్టీ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా బానోత్ రమేష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్య సంగ్యానాయక్, ప్రధానకార్యదర్శిగా భూక్య భక్షా, ప్రచారకమిటీ అధ్యక్షులుగా వీరన్నలను ఎన్నికయ్యారు. రమేష్‌నాయక్ మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ జిల్లాపార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డాక్టర్ రాంచందర్ నాయక్, మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్ని రవీందర్, రజినికాంత్, శ్రీనివాస్,లింగ్యానాయక్,సుధాకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, హేమానాయక్, శ్రీను,రాజు,కోటేష్,రాంజీ,నరేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం



కురవి,మార్చి14,(ప్రభాతవార్త):
రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం హమ్యలతండాలో మంత్రి సత్యవతిరాథోడ్ సిడిపి నిధుల నుండి రూ.10లక్షలతో సీసీరోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూకల వేణుగోపాల్‌రెడ్డి, ఐలి నరహరి,డాక్టర్ సుందర్ నాయక్, భవాని, నెహ్రూనాయక్, భద్రునాయక్, జీవన్, అర్జున్‌చవాన్, వెంకన్న, వీరన్న,రమేష్, లచ్చిరాం,చిరంజీవి,గోపి,కరణ్‌సింగ్,తులసిరామ్, రామన్న,దాలా, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ అవయవాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ,మార్చి14,(ప్రభాతవార్త): రాష్ట్రప్రభుత్వం జారీచేసిన సదరం సర్టిఫికెట్ ఉన్న వికలాంగుల నుండి కృత్రిమ అవయవాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి తెలిపారు. దివ్యాంగులు ఈ నెల 13 నుండి 24వ తేదీ వరకు సదరంసర్టిఫికెట్, ఆధార్‌కార్డు,పాస్‌పోర్టు,ఆదాయ ధృవీకరణ పత్రాలతో వారి వారి గ్రామాల అంగన్‌వాడీ టీచర్లకు, మున్సిపాలిటి కేంద్రంలోని మెప్మా ఆర్పీలకు మున్సిపల్ కమీషనర్ పేరుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28,29తేదీలలో నెట్వెడ్ చెన్నై వారి సహకారంతో ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ఆధ్వర్యంలో కృత్రిమ అవయవాలు అయిన ట్రైసైకిల్, వీల్‌చైర్స్, చేతి కర్రలు, వినికిడి యంత్రాలు మున్సిపల్ కార్యాలయంలో అందజేయనున్నట్లు ఆమె పెర్కొన్నారు. పూర్తి వివరాలకు సెల్‌నెం:9866616762 ను సంప్రదించాలని కోరారు.

# ఎంపిడిఓ కార్యాలయానికి 'తాళం'

## -బిల్లులు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం : బిజేపి

దంతాలపల్లి, మార్చి14, ప్రభాతవార్త



గతంలో ఆగమేఘాల మీద నూతన మండలాలు ఏర్పాటు చేయగా దానిలో బాగంగానే దంతాలపల్లిని మండలకేంద్రంగా ఏర్పాటు చేసి ప్రైవేట్ భవనాలను ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెకు తీసుకున్నారు. అప్పటి నుండి నేటి వరకు అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యజమాని నల్లగుంట్ల మల్లయ్య మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయానికి మంగళవారం మరోసారి తాళం వేశాడు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. కనీసం ప్రభుత్వ కార్యాలయాలకు కిరాయి కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఉదయం నుండి అధికారులు కార్యాలయం ముందే కూర్చున్న జిల్లా అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు బుద్దిచెపుతారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా సమయానికి జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్రప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడల ప్రధానకార్యదర్శి దాసరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి బాటలో నేను....

తొర్రూరు రూరల్, మార్చి14, ప్రభాతవార్త

ఇటీవల ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీలో సంచలనం సృష్టిస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి, మండలంలోని అమ్మాపురం ఎంపిటిసి విక్రమ్ రెడ్డి మర్యాధ పూర్వ కంగా కలిశారు. ఈ నేపద్యంలో భవిష్యత్తు రాజకీయ కార్యచరణపై దీర్ఘకాలికంగా చర్చించడం జరిగిందని, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాటలోనే తాను ప్రయాణిస్తానని విక్రమ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు



పాతూరి సురేందర్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, ప్రవీణ్ నాయక్, సురేష్ నాయక్, చిమ్ముల సురేష్‌రెడ్డి, యాకన్న తదితరులున్నారు.

# పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నర్సింహులపేట, మార్చి 14, ప్రభాతవార్త



మండలంలోని కౌంసల్యదేవిపల్లి ఎంపి యుపిఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవంను నిర్వహించుకున్న నేపద్యంలో తోటి విద్యార్థులే, తన తోటి విద్యార్థులకు భోదించిన తీరు పలువురి



ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఎచ్ఎం గొట్టిముక్కుల మోహన్‌రెడ్డి స్వయం పరిపాలన దినోత్సవంలో అత్యున్నత ప్రతిభ కనపర్చిన పలువురు ఒక్కరోజు ఉపాధ్యాయులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు ప్రభాకర్, మహేందర్, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరులో.......

తొర్రూరు : నేడు ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబోధనను రేపటి ఉపాధ్యాయులుగా తయారై దేశభవిష్యత్తు కోసం విద్యార్థులు పాటుపడాలని పాఠశాల ఎచ్ఎం గుంటుక యాకయ్య అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవాలలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమేశ్వర్, హైమావతి, విమలాదేవి, రోజా, రాణి, రేణుక, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శిశుమాస ఉత్సవాలు

తొర్రూరు రూరల్, మార్చి14, ప్రభాతవార్త



ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలల్లో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ గౌసియా సూచించారు. మంగళవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శిశుమాస ఉత్సవాలలో బాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల అభివృద్ధికోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం ఎం.రవి, ఉపసర్పంచ్ రాజు, నడిగడ్డ అశోక్, అంగన్వాడీ టీచర్లు పద్మ, సుజాత, ఇందిరమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లింగయ్యపై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు రూరల్, మార్చి14, ప్రభాతవార్త



మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గ బిజేపి ఇంచార్జీ పెదగాని సోమయ్య అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైకి సతీష్‌కు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లెకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లాకార్యదర్శి పరుపాటి రాంమోహన్‌రెడ్డి, నాయకులు పైండ్ల రాజేష్, వినయ్‌కుమార్,శర్మ,నూకల నవీన్,గంధం రాజు, జలగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బిజేపి,బిజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

నెల్లికుదురు, మార్చి 14, ప్రభాతవార్త



రంగారెడ్డి జిల్లాలో టిఆర్ఎస్ నాయకులు, యువమోర్చా నాయకులు బహిరంగా చర్చకు సిద్దమా అని పిలుపునిచ్చినా నేపద్యంలో మండలానికి చెందిన బిజేపి,బిజేవైఎం నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బిజేపి మండల పార్టీ అధ్యక్షులు చందు కుమార్, బిజేవైఎం నాయకులు సురేందర్‌లతోపాటు పలువుర్నీ ముందస్తు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## కూరగాయల సాగుతో అధిక దిగుబడులు

నర్సింహులపేట, మార్చి 14, ప్రభాతవార్త



వేసవిలో కూరగాయల పంటల సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని పాండ్యతండ, జయపురం గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న కూరగాయల పంటలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ....వేసవిలో కూరగాయలు టమాట, బెండ, వంగ, ఆకు కూరలు, దోసపంటలను వేసుకున్నట్లైయితే పంట అధిక దిగుబడి రావడంతో రైతులు ఆర్దికంగా బలపడుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్పతి, తిరుపతి, రమేష్, వెంకన్న, సరోజతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళలకు ఆరోగ్య శిభిరం

దంతాలపల్లి, మార్చి14, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యమహిళా పథకంలో భాగంగా మంగళవారం దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా ఆరోగ్య క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపుకు దంతాలపల్లి,దాట్ల, గున్నేపల్లి, కుమ్మరికుంట్ల సబ్‌సెంటర్‌ల నుండి వచ్చిన మహిళలకు వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చైతన్య, స్పందన, సూపర్‌వైజర్ రమణ, స్టాఫ్‌నర్సు స్వప్న, ఏఎన్ఎం సుభద్ర, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.




## బొద్దుగొండలో మిల్లెట్ ఫెస్ట్



గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త

అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం పురస్కరించుకొని స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా మండలంలోని బొద్దుగొండ గ్రామంలో ఐసిడిఎస్ క్లస్టర్ స్థాయి మిల్లెట్ ఫెస్టివల్ నిర్వహించారు. గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొద్దుగొండ క్లస్టర్ కిందికి వచ్చే బొద్దుగొండ, కొల్లాపురం, జగన్నాయకులగూడెం, ఎర్రకుంటతండా గ్రామ పంచాయతీలకు చెందిన అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో ఈ మిల్లెట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు చిరు ధాన్యాలతో చేసిన ఆహారాలను ప్రదర్శించారు. ఈ వేడుకలో పాల్గొన్న సిడిపిఓ నిలోఫర్అజ్మీ మాట్లాడుతూ మానవుడి ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగ పడే చిరు(సిరి) ధాన్యాలు నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని కోరారు. చిరు ధాన్యాల ప్రాధాన్యతను గుర్తించేందుకే 2023ను అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా గుర్తించారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రదర్శించిన సిరి ధాన్యాల ఆహార పదార్థాలను సిడిపిఓ ఈ సందర్భంగా పరిశీలించారు. బాల్య వివాహాల నిరోధం గురించి కూడా ఈ సమావేశంలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెనక రాంమూర్తి, ముక్క లక్ష్మణ్‌రావు, పిన్నింటి సుధాకర్ రావు, రాజశేఖర్, పంచాయతి కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ భారతి, పోషణ్ అభియాన్ చైతన్య పాల్గొన్నారు.

## బహుజనుల అభివృద్ధికి కృషి చేయాలి



కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త

పాలకులు బహుజనుల అభివృద్ధికి కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కొరకు పాటుపడాలని అంబేద్కర్ యువజనసంఘం జిల్లా అధ్యక్షుడు, దళితరత్న కామ సంజీవరావు కోరారు. మండలంలోని అమీనాపురం గ్రామ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన అంబేద్కర్ యువజన సంఘం గ్రామ మహాసభలో పాల్గొన్న సంజీవరావు అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి, దివంగత ఎవైయు మండల అధ్యక్షుడు దండు నగేష్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో పదవులను అనుభవిస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ వర్గాలకు రాజ్యాంగ యుతంగా అందాల్సిన ఫలాలు అందే విధంగా కృషి చేయాలన్నారు. బహుజనులపై, మహిళలపై జరుగుతున్న దాడులు ఆగడం లేదన్నారు. అంబేద్కర్ వాదం ద్వారానే దేశంలో నెలకొని ఉన్న అసమానతలను అడ్డుకోవచ్చన్నారు. రాష్ట్రంలోని దళితులందరికీ మూడెకరాల భూమి, దళితబంధు అమలు హామీలను ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజనసంఘం జిల్లా నాయకులు నిరుడు సామేల్, మందుల కృష్ణమూర్తి, తప్పట్ల వీరన్న, కనకం బాబు, పురం రమేష్, ఏలియా, కట్టయ్య, శ్రీనివాస్, వెంకటకన్నా, యాకయ్య, యాకుబ్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జాతీయ సభ్యుడు ఎన్ఎ స్టాలిన్, మండల అడహక్ కమిటి సభ్యులు సోమారపు మదార్, కట్కూరి ప్రేమ్‌కుమార్, యాకయ్య, ఆనందం పాల్గొన్నారు.

## 17న గూడూరు మండలసభ

గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త

గూడూరు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. ఆరోజు ఉదయం కార్యాలయ మీటింగ్ హాల్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. వివిధ శాఖల మండలస్థాయి అధికారులు తమతమ ప్రగతి నివేదికలను వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## తహసిల్దార్‌పై ఐటిడిఎ పిఓకు ఫిర్యాదు




గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త

గూడూరు తహసిల్దార్ వ్యవహార తీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎన్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకుడు బానోతు రామన్ననాయక్ సోమవారం ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేసారు. ఈమేరకు సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా పిఓ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేసినట్లు రామన్ననాయక్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఏజెన్సీ, పెసా చట్టాలకు వ్యతిరేకంగా తహసిల్దార్ వ్యవహరిస్తున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇసుక, మొరం, మట్టిని అక్రమంగా తరలిస్తున్నవారికి సహకరిస్తున్నారని తన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. దీనిపై ఐటిడిఏ పిఓ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించి తహసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలని, లేకుంటే గిరిజన సంఘాలను కలుపుకొని ఆందోళనలు చేపడతామన్నారు.

## వేతనాల కోసం పంచాయతి సిబ్బంది నిరసన



కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త

వేతనాలు లేకుండా తమతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తున్నదంటూ ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలో గ్రామపంచాయతి సిబ్బంది తమ వేతనాల కోసం నిరసన వ్యక్తం చేసారు. వేతనాలు లేక సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పంచాయితి ఉద్యోగి నలమాస శ్రీనుతో పాటు పలువురు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేసారు. ఆరు మాసాలుగా పంచాయతి సిబ్బందికి వేతనాలు లేకున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా గ్రామపంచాయతిలలో పని చేస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలను జిఓనం.60 ప్రకారం విడుదల చేసి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో సిబ్బంది గద్దం యాదగిరి, ఇస్లావత్ నవీన్, సతీష్ పాల్గొన్నారు.

## పంచాయతి కార్యదర్శిపై కేసు నమోదు

గూడూరు, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన ఓ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి బోడ రాజుపై దాడికి పాల్పడిన మండలంలోని గుండెంగ గ్రామపంచాయతి కార్యదర్శి అజ్మీర కోటేష్‌పై మంగళవారం కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు. గూడూరు సమీపంలోని నెక్కొండ రోడ్డుపై ఉన్న ఓ పెట్రోల్ బంక్ వద్ద విలేకరి రాజు పెట్రోల్ పోయిస్తుండగా అక్కడికి వచ్చిన పంచాయతి కార్యదర్శి కోటేష్ విలేకరి పట్ల అవహేళనగా మాట్లాడుతూ దాడికి పాల్పడ్డాడని తెలిపారు. దీనిపై రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంచాయతి కార్యదర్శిపై ఐపిసి 290, 324, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ దిలీప్ తెలిపారు.

## విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఎంచుకోవాలి



కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త

విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఎంచుకొని ఎస్ఎస్‌సి పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వడ్డె రాజేందర్ అన్నారు. మండలంలోని పెనుగొండ జెడ్పీహైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు అక్కడి పెనుగొండ వికాస పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజేందర్ మాట్లాడుతూ ఎస్ఎస్‌సిలో మెరిట్ మార్కులు సాధిస్తే విద్యార్థుల భవిశ్యత్తు ఎంతో బాగుంటుందన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఎస్ఎస్‌సిలో 10/10జిపిఎ సాధించాలని కోరారు. పెనుగొండ వికాస్ పరిషత్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. టాలెంట్ టెస్టు నిర్వహణకు సహకరించిన దాతలకు ఈ సందర్భంగా సంస్థ నుండి కృతజ్ఞతలు తెలిపారు. టాలెంట్ టెస్టులో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులు మండల చందన, మండల శ్రావ్య, శ్రుతిలకు నగదు పారితోషికంతో పాటు షీల్డులు అందజేసారు. టెస్టులో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహకంగా ఎగ్జామ్ ప్యాడ్స్ బహుకరించారు. కార్యక్రమంలో జిడిసి లైబ్రేరియన్ మల్లేషం, హెచ్ఎం ఫారూఖ్, వికాస్ పరిషత్ అధ్యక్షుడు శరత్‌వారి, కాకి సంజీవ, ఇస్లాం, అంజయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కోరుకొండపల్లిలో కంటి వెలుగు



కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళ వారం జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కోసం కంటి వెలుగు ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేల్లి జ్యోతి, శ్రీనివాస్, పనికెర కోరుమల్లు, బీరంరామ్మోహన్‌రెడ్డి, దాసరి మధు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగికి సమ్మగౌడ్‌ఫౌండేషన్ సాయం



కేసముద్రం, మార్చి 14, ప్రభాతవార్త

పోటీ పరీక్షలకు హాజరవుతున్న నిరుద్యోగికి తమ వంతు సాయంగా మండలానికి చెందిన నమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ రూ.20 వేల ఆర్థికసాయం అందించారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద ప్రవీణ్ పిజి బిఈడి పూర్తి చేసి గురుకులంలో టీచర్ ఉద్యోగం కొరకు ధరఖాస్తు చేసారు. అయితే ఇందుకు పోటీ పరీక్ష రాసేందుకు అవసరమైన కోచింగ్‌కు వెళ్లేందుకు ఆర్థికస్థోమత లేక బాధపడుతున్న విశయాన్ని తెలుసుకున్న సమ్మయ్యగౌడ్ తన చేయూతనిచ్చేందుకు ముందుకొచ్చారు. ప్రవీణ్ కోచింగ్‌కు వెళ్లే కోచింగ్ సెంటర్‌వారికి చెల్లించాల్సిన రూ.20 వేలను సమ్మయ్యగౌడ్ తన సంస్థ ద్వారా చెల్లించి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. దీంతో కోచింగ్ సెంటర్‌లో జాయిన్ అయిన ప్రవీణ్ తనకు సాయమందించిన సమ్మయ్యగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేకాకుండా సమ్మయ్యగౌడ్ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను మండల ప్రజలు అభినందించారు.

# ప్రతి మంగళవారం మహిళలదే

## మహిళా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
## రాష్ట్ర స్త్రీ,శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

**మహబూబాబాద్ ప్రతినిధి,మార్చి14,ప్రభాతవార్త:**
ఇకపై ప్రతి మంగళవారం మహిళలదే అని వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని రాష్ట్ర గిరిజన సంక్షేమం,మహిళ శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యమహిళా కార్యక్రమాన్ని కలెక్టర్ కె.శశాంక, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన మహిళల గురించి ఆలోచన చేస్తుందన్నారు. మహిళలకు 8రకాల వ్యాదులకు ఉచితంగా పరీక్షలు చేయనున్నట్లు ఆమె పెర్కొన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళల దినోత్స వం సందర్భంగా తీసుకున్న బృహత్తరమైన నిర్ణయం ఆరోగ్య మహిళా కార్యక్రమం అని అన్నారు. ప్రతీ మహిళ తండ్రి,భర్త,కొడుకు,కూతురు సమక్షంలోనే జీవితం గడిపేస్తుందన్నారు. కుటుంబ బరువు,బాధ్యలతో పలు సమస్యలతో కొటుమిట్టాడుతున్న మహిళలు తన ఆరోగ్యం పట్టించుకోకపోవడమే కాక శక్తినంతా కుటుంబానికి దారపోయడంతో తగిన విశ్రాంతి లేకపోవడంతో మహిళలకే ఎక్కువ జబ్బులు వస్తున్నాయన్నారు. అందుకే ప్రభుత్వం గుర్తించి మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. అదేవిధంగా ప్రబుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీ సెక్షన్‌లను తగ్గిస్తూ సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగమే ఒక్కరోజులో ప్రభుత్వ డాక్టర్ 19ప్రసవాలు చేయగా అందులో 15సాధారణ ప్రసవాలు జరిగాయన్నారు. ఈ సందర్భంగా సంబందిత డాక్టర్‌లను మంత్రి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి ఆవరణలో 2.40కోట్లతో నిర్మించి ప్రారంభోత్స వానికి సిద్దంగా ఉన్న రెడియాలజి హోబ్‌లను సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రికి రూ.కోటి మంజూరు చేస్తున్నామని అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్జీచైర్‌పర్స న్ బిందు, మున్సి పల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సి ప్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి హరీష్‌రాజ్, ఆసుపత్రి పర్యవేక్షకులు వెంకట్రాములు, డాక్టర్ వెంకట్, ఆర్ఎంఒ వైదేహి, డాక్టర్ జగదీష్, వైద్యబృందం తదితరులు పాల్గొన్నారు.





# మంత్రికి నకిరేకల్ ఎమ్మెల్యే అనుచిత మాటలు గుర్తుకురాలేదా

## బంగారు తెలంగాణ అనిచెప్పి బార్లతెంగాణ చేశారు
## మంత్రి తీరుపై మండిపడ్డ బిజెపినేతలు



**ప్రసభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్**
బంగారు తెలంగాణ చేస్తామనిచెప్పి బార్లతెలగాణ చేశారని ,రాష్ట్రంలో మద్యాన్ని ఏరులైపారిస్తున్న ఎమ్మెల్సీ కవిత లిక్కర్‌కేసులో ఇరుకుంటే తమ స్వార్థప్రయోజనాలకోసం స్పందిస్తున్న బిఆర్ఎస్ గిరిజన మంత్రి, యంపి ఇతర నాయకులు ఇటీవల నకిరేకల్ ఎమ్మెల్యే చిరుముర్తి లింగయ్య చేసిన అనుచితవ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్రఅద్యక్షులు జాటోత్ హుస్సే న్‌నాయక్,బిజెపి జిల్లాఅద్యక్షులు రామచంద్రరావులు ప్రశ్నించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని పార్టీకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడు భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమావెంటేశ్వరరావు కొడుకు వలన ఒక కుటుంబమే అత్మహత్యచేసుకుందని, బండి సంజయ్ మాటలపై మాట్లాడుతున్న మానుకోట యంపి కవిత ,గిరిజన బిడ్డ డాక్టర్ ప్రీతి ఘటనమీద ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.సిరిసిల్లలో 9ఏండ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిందే బిఆర్ఎస్ సర్పంచ్ భర్తఅయితే బిఆర్ఎస్ నాయకులు ఎవవరి కొమ్ము కాశారని మండిపడ్డారు.అసలు లైంగింగ దాడులకు పాల్పడేది బిఆర్ఎస్ నాయకులే అయినప్పుడు బిఆర్ఎస్ కారు పార్టీ కాదు, అది కామంధుల పార్టీఅని అరోపించారు.ఈ సమావేశంలో జిల్లాప్రదాన కార్యదర్శి మహేష్, రాష్ట్రకార్యవర్గసభ్యులు యేపేసీతయ్య, జిల్లాకోశాదికారి శ్యాంశర్మ, నాయకులు శ్రీనివాస్, సురేందర్, లక్ష్మినరసింహా, రాంబాబు, సందీప్, యశ్వంత్, భరత్, సీతారాం, శివసాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం పంట సాగుపై అవగాహన అవసరం



## ఐటిడిఏ పీఓ అంకిత్

**ములుగు, మార్చి 14, ప్రభాతవార్త :**
జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం పంట సాగుపై అవగాహన పెంచుకోవాలని ఐటిడిఏ పీఓ అంకిత్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఉద్యానవన శాఖ కేఎన్ బయో సైన్స్ ఆధ్వర్యంలో అయిల్ ఫాం పంట సాగుపై మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై మొదట జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం పంట 1250 ఎకరాల భూమిలో సాగుచేస్తున్నారని తెలిపారు. దైనందిన జీవితంలో మనుషులకు వంటనూనెలు ఎక్కువ వినియోగించు కుంటున్నారని అందుకు జిల్లాలో రైతులు ఆయిల్ ఫాం పంట సాగుపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కేఎన్ బయో సైన్స్ ఎండీ సుధారెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫాం పంట సాగు విధానాలు ప్రతి రైతుకు అవసరమని తెలిపారు. ఆయిల్ ఫాం చెట్టును 30 సంవత్సరాలు పెంచుకోవచ్చని, చెట్ల గెలల ద్వారా ఆయిల్ వస్తుందని, ప్రతి రైతు ఎకరానికి మూడు లక్షల వరకు దిగుబడి సాధించవచ్చునని పేర్కొన్నారు. వీలైనంత త్వరలో జిల్లాలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ రాబోతుందని తెలిపారు. శాస్త్రవేత్త డా. ఎం.వి ప్రసాద్ రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లాలోని వివిధ మండలాల రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# నూతన డ్రైనేజి నిర్మాణ పర్యవేక్షణలో కార్పొరేటర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్‌లోని బట్టల బజార్ మేయిర్‌రోడ్డు నుండి గర్మిలవారి వీది మాజీ మేయర్ గల్లి వరకు 9లక్షల నిర్మాణ పనులకు నిధులు మంజూరి కావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్ మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావు, మున్సి పల్ కార్పొరేషన్ ఏఇ హబీబ్, కాంట్రాక్టర్ చంద్రమోహన్ డ్రైనిజిని సందర్శించారు. రానున్న వేసవి కాలనాన్ని ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని స్థానిక సమస్యల ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా డివిజన్లలోని కాలనీలను సందర్శించి మరమ్మత్తులకు నోచుకోక ఉన్న చేతి బోరింగ్ పంపులను మున్సి పల్ కార్పొరేషన్ అధికారులతో స్థానిక కార్పొరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్, మున్సి పల్ అధికారులు లింగమూర్తితో రిపేరింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పందికొండ శివరాజు, కిరణ్‌కుమార్, సోను, మధన్, మస్తాన్, రబ్బారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ నిబంధనలకు నీళ్లు.....

## ఎమ్మార్పీకి మించి అధిక రెట్లకు అమ్మకాలు
## ఎన్ఫోర్స్మెంట్ దాడి జరిగినా మారని తీరు
## జోరుగా సాగుతున్న సిండికేట్ దందా
## బెల్ట్ షాపులకు ప్రత్యేక షాప్....రిటైల్‌కు ప్రత్యేక షాప్

**టేకుమట్ల, మార్చి 13, ప్రభాతవార్త**
టేకుమట్ల మండలంలో కొనసాగుతున్న వైన్ షాపు ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి కొనసాగడం వల్ల మందుబాబులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత సంవత్స రంలో టేకుమట్ల మండలానికి రెండు వైన్ షాప్‌లు మంజూరు కాగా ఒకటి టేకుమట్ల మండల కేంద్రంలో మరోకటి మండలంలోని వెలిశాల గ్రామంలో ఏర్పాటు చేశారు. కాగా ఇట్టి రెండు వైన్ షాపులలో ఎమ్మార్పీ ధరలను విస్మరించి అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తున్నారు. మండలంలో అత్యధికంగా అమ్మకం అయ్యే మద్యం, బీర్లు పెద్ద మొత్తంలో బెల్ట్ షాపులకు అమ్మకం చేసేందుకు ప్రత్యేకంగా ఒక వైన్ షాపు, రిటైల్‌గా అమ్మకాలు చేయడానికి మరో వైన్ షాప్‌ను కేటాయించి మందుబాబులను ఇబ్బందులు గురిచేస్తున్నారు. కాగా నిన్న (ఆదివారం) ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మండంలోని శ్రీలక్ష్మిరసింహస్వామి వైన్ షాప్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి వైన్ షాపులు సీజ్ చేసినప్పటికి ఈ రోజు అనగా సోమవారం రోజు కుడా మరో వైన్ షాపులో నిబంధనలో ంచి ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు మద్యం అమ్ముతున్నారు. కేసు నమోదు చేసి ఓ షాప్ నీ సీజ్ చేసిన అధిక రెట్లకు అమ్మహాలు నిర్వహించడం మానడం లేదు.




### విచ్చలవిడిగా బెల్ట్ షాపుల దందా
### అధిక ధరలకు మద్యం అమ్మకాలు

టేకుమట్ల మండలంలో 24 గ్రామ పంచాయితీలలో ప్రతి గ్రామంలో మూడు నుంచి ఆరు బెల్ట్ షాపులు, టేకుమట్ల మండల కేంద్రంలో పది బెల్ట్ షాపులు సాగుతున్నాయి. మండల కేంద్రంలో కొనసాగుతున్న వైన్ షాపులో ఒక ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేసి మండలంలో అత్యధికంగా అమ్ముడుపోయే మద్యం (బ్రాండ్‌లు), బీర్లను ప్రభుత్వ నిబంధలైన ఎమ్మార్పీ ధరలను ఉల్లంభించి ఎమ్మార్పీ ఒక క్వాటర్కు ఇరవై నుంచి ముప్పై రూపాయల అదనంగా వసూలు చేస్తూ బెల్ట్ షాపులకు అమ్మకాలు చేస్తున్నారు. మందుబాబులు స ంబంధిత మద్యం కోసం వైన్ షాప్‌కు వెళితే వారు అడిగిన మందు (బ్రాండ్) లేదని చెప్పి, బెల్టు షాపులో దొరుకుతుందని సంబంధిత షాప్ నిర్వాహకులు నిర్లక్ష్య సమాధానం చెప్తున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు వైన్‌షాపుల నుంచి మధ ్యం తీసుకొచ్చిన బెల్ట్ షాపు నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ మందుకు మరో ఇరవై రూపాయలు అదనంగా వసూలు చేస్తూ మందుబాబుల జేబులు గుల్ల చేస్తున్నారని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### జనావాసాల మధ్య వైన్ షాపు పర్మిట్ రూమ్ లేక ఇబ్బందులు...

టేకుమట్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న వైన్ షాపు జనావాసాల మధ్య ఉండడంతో వైన్ షాప్ చుట్టూ పక్కల నివాసం ఉంటున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. జనావాసాల నుంచి వైన్ షాపును తొలగించాలని పలుమార్లు ప్రజలు నిరసనలు తెలియజేసినప్పటికి సంబంధిత ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే విధంగా వైన్ షాపుకు పర్మినెంట్ రాము లేకపోవడంతో మందు బాబులు బెల్ట్ షాపులను ఆశ్రయించక తప్పడం లేదు, బెల్ట్ షాపులను ఆశ్రయించక తప్పడం లేదు, బెల్ట్ షాపులోకి వెళ్ళిన మందుబాబులకు బెల్ట్ షాప్ నిర్వాహకులు ఒక క్వార్టర్కు ఇరవై రూపాయల చొప్పున సిట్టింగ్ చార్జర్లను ముక్కుపుడి వసూలు చేస్తున్నారు. సిట్టింగ్ చార్జీలను తప్పించుకోవడం కోసం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించుటకు వెళ్లిన మద్యం ప్రియులకు పోలీస్ రైడింగ్‌లో దొరికితే జరిమానాలు తప్పడం లేదు. ఇప్పటికైనా టేకుమట్ల వైన్ షాప్ ఆధ్వర్యంలో వెంటనే పర్మిట్ రూమ్ ఏర్పాటు చేయాలని మండలంలోని మందు బాబులు డిమాండ్ చేస్తున్నారు.

### వెలిశాల నుంచి టేకుమట్లకు వైన్ షాపు తరలింపులో ఆంతర్యం ఏంటి....?

టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో కొనసాగుతున్న వైన్ షాప్‌ను ఇటీవల సంబంధిత నిర్వహకులు హూటాహుటిన రాత్రికి రాత్రే టేకుమట్ల మండల కేంద్రానికి తరలించారు. వైన్ షాప్ తరలించడం వలన ఆ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, వెలిశాల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు ఈ వైన్ షాప్ అందుబాటులో ఉండడం వలన మందుబాబులకు ఇబ్బందులు లేకుండా ఉండేది. కాగా సరైన అమ్మకాలు జరగడం లేదనే పేరిట టేకుమట్లకి తరలించి రెండు వైన్ షాపుల యాజమాన్యం కుమ్మక్కై ఒకటి హోల్ సేల్, మరొకటి రిటైల్‌గా అమ్మకాలు నిర్వహించడం వలన మందుబాబుల జేబులు గుల్ల పోతున్నాయి. అమ్మకాలు సరిగా లేవనే కారణంతో వెలిశాల నుంచి టేకుమట్లకు వైన్‌షాప్‌ను తరలించడంలో ఎలాంటి అనుమతులు లేకున్నా షాపును తరలించాలని ఆరోపణలు మండలంలో కోకొల్లులుగా వెల్లువెత్తున్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేకున్నా వైన్ షాపును తరలించడంలో ఆంతర్యం ఏయిటిని ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇట్టి విషయం పై సంబంధిత అధికారులను, వైన్ షాప్ నిర్వాహకులను వివరణ కోసం ఫోన్ కాల్ చేయగా సరి అయిన సమాదానం ఇవ్వకుండా దాట వేస్తున్నారు. పై రెండు వైన్ షాపులలో ఎమా ్మర్పీ పై ఇరవై రూపాయల నుంచి ముప్పై రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో పడి వైన్ షాపుల తనిఖీలను లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా మండలంలో విచ్చలవిడి కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వాహకులపై స్థానిక పోలీసులు స ంబంధిత ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టి బెల్ట్ షాపులను అదుపులో పెట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.